నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY


20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

## 20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్


శనివారం 05-10-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 158 రూ॥ 6.00



## "సివిల్ సప్లై" ప్రక్షాళన జరిగే(నా)..! ఎపిసోడ్-1

# ప్రభుత్వానికి ,మిల్లర్లకు మధ్య దళారులెందుకు?








- దళారులు దూరి దోచుకుంటున్నారు!
- మిల్లర్ల నెత్తిన చెయ్యి పెడుతున్నారు?
- ఏజెన్సీలకు అధికారులు కొమ్ముకాస్తున్నారు.
- మిల్లర్లను ఇబ్బందులు పెడుతున్నారు.
- మిల్లర్ల నుంచి ధాన్యం కాకుండా డబ్బులు వసూలు చేస్తున్నారు.
- రెండు రకాలుగా మిల్లర్లు మోసపోతున్నారు.
- ప్రభుత్వమే రైతులకు డబ్బులు చెల్లించినప్పుడు మధ్యవర్తులెందుకు?




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888


మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

## గత పది సంవత్సారాల నుండి మిల్లర్లను పిలిచి ప్రభుత్వాలు మాట్లాడింది లేదు

### అక్రమ మిల్లర్లు మాత్రమే బాగుపడ్డారు. | అసలైన మిల్లర్లు అవస్థలు పడుతున్నారు. | మిల్లర్ల గోడు వింటున్నది లేదు.

- సమాజం మిల్లర్లను దోషులనుకుంటోంది.
- దోషులెవరో బైటపడుతుంది.
- దోచుకున్న వారి బాగోతం వెలుగులోకి వస్తుంది.
- మిల్లర్లేకానీ వారికి ధాన్యమెలా చేరింది.
- ఏజెన్సీల అవతారం ఎత్తిన వాళ్లెవరు?
- ఏజెన్సీల మాట ప్రభుత్వం ఎందుకు వింటున్నట్లు?
- అధికారుల ఏజెన్సీల చేతుల్లో వున్నారా?

- ఏజెన్సీలు అధికారుల కనుసన్నల్లో సాగుతున్నాయా?
- ఏ రకంగా చూసినా నష్టం ప్రభుత్వానికే...
- మిల్లర్ల మీద వేధింపులకే..
- ఏజెన్సీల గుట్టు రట్టు చేసేవారెవరు!
- ఏజెన్సీల ముసుగులో వున్న మిల్లర్లు పదేళ్ల మినహాయింపు తెచ్చుకుంటే ప్రభుత్వం ఏం చేస్తోంది?
- ఏజెన్సీలే ధాన్యం కొలుగోలులో కీలకమైనప్పుడు అధికారులెందుకు?
- ఇంత పెద్ద సివిల్ సప్లయ్ వ్యవస్థ ఎందుకు?
- అసలైన మిల్లర్లకు దిక్కు తోచని పరిస్థితి ఎందుకు?

## రైతు బతికింది లేదు...ప్రభుత్వానికి ఆదాయం చెందింది లేదు!

హైదరాబాద్,నేటిధాత్రి: రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొన్ని ఏజెన్సీలు దారి మళ్లిస్తున్నాయి. ధాన్యం పేరు చెప్పి దోచుకుంటున్నాయి. దళారులుగా మారిన ఏజెన్సీల మూలంగా రాష్ట్రంలోని వరి ధాన్యానికి లెక్కాపత్రం లేకుండాపోతోంది. రైస్ మిల్లర్లను నుంచి ధాన్యం సేకరించాల్సిన దళారీ సంస్థలు వారి నుంచి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వానికి చేరాల్సిన బియ్యాన్ని చేరకుండా చేస్తున్నారు. మొత్తానికి అటు మిల్లర్ల నెత్తిన చెయ్యి పెడుతున్నారు. ప్రభుత్వాదాయానికి గండిపెడుతున్నారు. రెండు వ్యవస్థల మధ్య వారధిగా వుండాల్సిన ఏజెన్సీల మాయాజాలం మూలంగా మొదటికే మోసం వస్తోంది. ప్రభుత్వం కుదేలౌతోంది. ఇక్కగ కొన్ని విషయాలు ఆసక్తిగానూ, ఆశ్చర్యంగానూ వుంటాయి. ఉమ్మడి రాష్ట్రంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని మార్కెట్‌కు తరలించిన సందర్భంలో మిల్లర్లు, ఇతర వ్యాపారులైన దళారులు కొనుగోలు చేసేవారు. కొంత సివిల్ సప్లైయ్ శాఖ కొనుగోలు చేసేది. అయితే రైతులు సకాలంలో డబ్బు చేతికందక ఇబ్బందులు పడుతుండేవారు. దాన్యం సేకరించిన వారి చుట్టూ రైతులు తిరగాల్సివచ్చేది. పైగా వడ్ల నాణ్యతపేరుతో అనేక కోతలు కోశేవారు. కొనుగోలు మాయాజాలంలో రైతులు నష్టపోయేవారు. తెలంగాణలో రైతులు ఆ రకంగా ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఒక వేళ ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినా, దళారులు చెల్లించేవారు. రైతులు అలా కూడా ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భాలుండేవి. తెలంగాణ వచ్చిన తర్వాత పరిస్థితి మారింది. రైతులు పండించినధాన్యాన్ని ప్రభుత్వం నేరుగా కొనడం మొదలుపెట్టింది. రైతులను దళారులు మోసం చేయకుండా అడ్డుపడ్డట్టైంది.

రైతులు పండిన పంట అమ్ముకున్న తర్వాత డబ్బుల కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేకుండాపోయింది. పైగా గతంలో ధాన్యంలో తేమ, మట్టి, తడిసిన ధాన్యం వంటి కొర్రీలు పెట్టి కొనుగోలును అడ్డికిపావు శేరు కొనుగోలు చేసేవారు. ఒక వేళ తడిసిన ధాన్యం రైతులు అమ్ముకోలేని పరిస్థితులు కూడా ఎదుర్కొన్న సందర్భాలున్నాయి. ఆరుగాలం కష్టించి పండించిన వడ్లు నీళ్లపాలై రైతులు కన్నీటి పాలయ్యేవారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఆ కొనుగోలులో పెద్దఎత్తున మార్పులు తెచ్చారు. ఇది రైతులకు మేలు చేసినా, రైస్ మిల్లర్లకు వరంగా మారింది. కాని ఇంత కాలం ప్రభుత్వం ఇస్తున్న ధాన్యాన్ని మిల్లర్లే మాయం చేస్తున్నారన్న అపోహ అంతాటా వుంది. కాని ప్రభుత్వాలు దాన్యం సేకరణ కోసం ఏజెన్సీలు ఏర్పాటు చేసినట్లు చాలా మందికి తెలియదు. దాంతో మిల్లర్లనే వేలెత్తి చూపడం అలవాటుచేసుకున్నారు. కాని మిల్లర్లు మింగేది కొద్దిగానే అంటున్నారు. అది కూడా నిజమైన మిల్లర్లు తిన్నది ఏమీ లేదని, మిలర్ల ముసుగోలు వున్న కొంత మంది మిల్లులే లేని వాళ్లున్నారన్న సత్యాలు ఇప్పుడిప్పుడే వెలుగులోకి వస్తున్నాయి. కొందరు మిల్లులేని మిల్లర్లు రింగుగా మారి, మిల్లర్ల వద్దనున్న ధాన్యాన్ని తమ ధాన్యంగా లెక్కలు చూపించి ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న ఘటనలు చూస్తూనేవున్నాయి. కాని ప్రభుత్వం ఇచ్చిన వడ్లను మిల్లర్లనుంచి ఏజెన్సీలునేరుగా సేకరించాలి. కాని ఆ పని చేయడం ఎజెన్సీలు చేయడం లేదు. మిల్లర్ల నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇది ఇప్పుడు పెద్ద సమస్యగా మారింది. అలా వసూలు చేసిన సొమ్మును ఏజెన్సీలు ప్రభుత్వానికి చెల్లించడం లేదు. నేరుగా వారి ఖాతాల్లో జమ చేసుకుంటున్నారు. ప్రభుత్వాదాయానికి ఏజెన్సీలు గండి పెడుతున్నారు. దాంతో ప్రభుత్వానికి కొన్ని వేల కోట్ల రూపాయాల ఆదాయం రాకుండా పోయింది. ఇప్పటి వరకు మిల్లర్లకు, సివిల్ సప్లయ్ అధికారులకు మధ్య వున్న అవగాహన ఒప్పందం మూలంగానే నష్టం జరుగుతుందనుకుంటున్నారు. కాని ఏజెన్సీలు పౌరసరఫరాల శాఖను ఆడిస్తున్నారన్న సంగతి తెలుస్తోంది. ఇక్కడ ప్రభుత్వం గమనించాల్సిన విషయం ఏమిటంటే ప్రభుత్వమే నేరుగా రైతులకు దాన్యానికి సంబంధించిన డబ్బులు అందిస్తోంది. నేరుగా రైతు అమ్మిన వడ్లకు ఖరీదు కట్టి, నాలుగు రోజుల్లో రైతు అకౌంట్లో డబ్బులు వేస్తున్నారు. ఆ వడ్లను సివిల్ సప్లయ్ అధికారులు నేరుగా వడ్లను మిల్లర్లకు అందిస్తే సరిపోతుంది. కాని ఇక్కడ ప్రభుత్వానికి, మిల్లర్లకు మ ధ్య ఎజెన్సీలు వచ్చి చేరాయి. ఇతర రాష్ట్రాలలో ఇలాంటి పరిస్థితి లేదు. దళారీ వ్యవస్థ లేదు. నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేసి వడ్లను మిల్లర్లుకు ష్యూరిటీ లెక్కన వడ్ల ఇస్తున్నారు. మిల్లింగ్ చేసినందుకు 110 రూపాయలు చెల్లిస్తున్నారు. తర్వాత సివిల్ సప్లయ్ అధికారులు ఆ బియ్యాన్ని గోడౌన్లకు చేరవేస్తున్నారు. కాని తెలంగాణలో మాత్రం అలా జరగడం లేదు. తెలంగాణలో మిలర్లకు మిల్లింగ్ చేసినందుకు కేవలం 10 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. అయితే మిల్లర్ల నుంచి బియ్యాన్ని సేకరించాల్సిన ఏజెన్సీలు వడ్లకు డబ్బులు వసూలు చేసి చేతులు దలుపుకుంటున్నారు. ఇది మిల్లర్లకు పెద్దఎత్తుననష్టం తెచ్చిపెడుతుంది. అందువల్ల ఈ డొంక తిరుగుడు వ్యవహారం ఎందుకు అని మిల్లర్లు ప్రశ్నిస్తున్నారు.

ఏజెన్సీల మూలంగా అటు మిల్లర్లు బతికింది లేదు. ఇటు ప్రభుత్వానికి సకాలం డబ్బు జమ జరిగింది లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే దళారుల మూలంగా ఒరిగిందేమీ లేదు. నష్టమే తప్ప రాష్ట్ర ప్రభుత్వానికి లాభం లేదు. ఈ వ్యవస్థ ఒక్క తెలంగాణలోనే వుండడం గమనార్హం. ఇలాంటి వ్యవస్థ మూలంగా కేవలం అక్రమ మిల్లర్లు మాత్రమే లబ్ధిపొందుతున్నారు. అసలైన మిల్లర్లు అవస్థలు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేలుకోవాల్సిన అవసరం వుంద. ముందు ప్రభుత్వం మిల్లర్లను పిలిపించుకొని మాట్లాడాల్సిన అవసవరం వుంది. తెలంగాణ వచ్చిన తర్వాత తొలి పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటెల రాజేందర్ ఏనాడు మిల్లర్లతో సమావేశమైంది లేదు. వారి సమస్యలు తెలుసుకున్నది లేదు. వారికి, ప్రభుత్వానికి మధ్య దళారీ వ్యవస్థ అవసరం లేదని చెప్పుకునే సమయం ఇచ్చింది లేదు. తర్వాత వచ్చిన గంగుల కమలాకర్ కూడా ఈటెల దారిలోనే నడిచారు. ఆయన కూడ ఏనాడు మిల్లర్లను పిలిచి మాట్లాడింది లేదు. మిల్లర్ల గోడు విన్నది లేదు. ఇప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై పది నెలలైనా మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేయలేదు. మిల్లర్లతో ప్రభుత్వం మాట్లాడితే అసలు సమస్య తెలుస్తుంది. ప్రభుత్వానికి

- ఇతర రాష్ట్రాలలో దళారులు లేదు.
- మిల్లింగ్ చార్జీలు ఇస్తే సరిపోతుంది!
- డొంక తిరుగుడు వ్యవహారమెందుకు?
- మిల్లర్లు లాభపడింది లేదు!
- దళారుల మూలంగా ఒరిగేదేమీ లేదు?
- తెలంగాణలో మాత్రమే ఎందుకున్నారు!

అందాల్సిన వేల కోట్ల సొమ్ము ఎవరి పాలైందో తేలేది. దోషులెవరో అప్పుడు తెలిసిపోతుంది. దోచుకున్న వారి బాగోతమంతా బైట పడుతుంది. ఇక్కడ ఏజెన్సీల అవతారం ఎత్తిన వారు ఎక్కడి నుంచో వచ్చిన వారు కాదు. తెలంగాణలోని కొంత మంది పేరు మోసిన మిల్లర్లే ఈ అవతారం ఎత్తినట్లు కూడా తెలుస్తోంది. వారి మాటలు నమ్మి గత ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం ఎందుకు తీసుకున్నది కూడా తేలిపోతుంది. రైతులకు నేరుగా డబ్బులు ప్రభుత్వమే చెల్లిస్తున్నప్పుడు, ఆ వడ్లను మిల్లర్లకు ఇస్తున్నప్పుడు చూసుకోవడానికి తెలంగాణలో పౌరసరఫరాల శాఖ వ్యవస్థ వుంది. కొన్ని వేల మంది ఉద్యోగులు అందులో పనిచేస్తున్నారు. వాళ్లు చేయాల్సిన పని కూడా ఇదే..మరి ఇంత పెద్ద వ్యవస్థను వదిలిపెట్టి, మధ్య నలుగురు మధ్య దళారులను నమ్మి వేల కోట్ల రూపాయల ధాన్యాన్ని ఎలా అప్పగిస్తారు? ఎందుకు అప్పగించారు? ఎవరి ప్రయోజనాల కోసం ఏర్పాటు చేశారన్నది కూడా తెలియాల్సిన అవసరం వుంది. ఏజెన్సీలకు పౌరసరఫరా వ్యవస్థకు మించిన వ్యవస్థ వుందా? అలాంటప్పుడు ఇంత పెద్ద వ్యవస్థ ఎందుకు? నేరుగా ఏజెన్సీల నుంచి ముందు డిపాజిట్లు సేకరించి, ధాన్యం వాళ్లకు ఇచ్చేస్తే సరిపోతుంది. పౌరసరఫరాల శాఖ మూసేస్తే ఓ పని అయిపోతుంది. అధికారులంతా ఏజెన్సీలకు కొమ్ముకాయడమేమిటి? ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏజెన్సీల చేతుల్లో అధికారులున్నారా? అధికారుల చేతుల్లో ఏజెన్సీలు పనిచేస్తున్నాయా? అర్థం కావడంలేదు. ఒక వేళ అదే జరిగితే అధికారులు ఎందుకు స్పందించడం లేదు. ఏజెన్సీ నుంచి వసూలుచేయాల్సిన సొమ్మును మిల్లర్లనుంచి వసూలు చేసేందుకు ఎందుకు తోడ్పడుతున్నారు. ఇలాంటి అనేక సందేహాలకు సమాధానం దొరకాలంటే ప్రభుత్వం నేరుగా మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేస్తే అసలు బాగోతాలన్నీ బైటకు వస్తాయి.

నిష్పక్షపాత వార్తల నిజరూపం
# నేటిధాత్రి ®
వసంతాల అక్షరోద్యమం 20 YEARS ANNIVERSARY
TELUGU DAILY


20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

శనివారం 05-10-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 158 రూ॥ 6.00





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888




ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# తగ్గని 'రియల్' బూమ్

- ధరల విషయంలో బెంగళూరును దాటిన హైదరాబాద్
- సామాన్యులను భయపెడుతున్నది రియల్టర్ల అక్రమాలే
- వెంచర్ల నిజాయతీపై ప్రజల్లో పెరుగుతున్న అనుమానాలు
- హైడ్రా, మూసీ కూల్చివేతల ఫలితం
- ఇంత జరుగుతున్నా తగ్గని 'రియల్'ధరలు
- అందుబాటులో లేని ధరలు కొనుగోళ్లకు అడ్డంకి
- సామాన్యులను దూరం చేస్తున్న రియల్టర్ల దురాశ
- మధ్యతరగతిని దూరం చేసుకుంటే వ్యాపారులకే నష్టం
- చుట్టుపక్కల గ్రామాల్లో వెంచర్లే నగర విస్తరణకు మార్గం
- సుందర నగరానికి సొగసైన పరిష్కారం

హైదరాబాద్,నేటిధాత్రి:

గత కొన్నేళ్లుగా పరిశీలిస్తే హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ ధరలు విపరీ తంగా పెరిగిపోవడం కనిపిస్తుంది. పెరుగుతున్న డిమాండ్ అనేది సర్వసాధా రణంగా చెప్పే కారణం. ఈ ధరల పెరుగుదల ప్రభావం అద్దెలపై కూడా పడుతోంది. ఉదాహరణకు 2023లో ఇళ్ల అద్దెలు ఏకంగా 30శాతం పెరుగుదలను నమోదు చేయడం గమనార్హం. ఇదిలావుండగా కొన్ని సూక్ష్మ మార్కెట్ల పరంగా ఆస్తుల ధరల విషయంలో హైదరాబాద్, బెంగళూరును దాటేసిందని కొందరు నిపుణుల అభిప్రాయం. ఉదాహరణకు కోకాపేట ప్రాంతంలో గత ఐదేళ్ల కాలంలో ఆస్తుల ధరలు ఏకంగా 89శాతం పెరిగాయి. ఒక అంచనా ప్రకారం 2019 నుంచి 2024 తొలి అర్ధభాగం వరకు పరిశీలిస్తే హైదరాబాద్‌లో ఆస్తుల ధరలు 64శాతం పెరుగుదల నమోదు చేస్తే, బెంగళూరులో ఇది కేవలం 57శాతానికి పరిమితం కావడం గమనార్హం.

నిజం చెప్పాలంటే హైదరాబ్ లేదా బెంగళూరుల్లో రియల్ ఎస్టేట్ వ్యాపా రానికి ఐ.టి.రంగం ఆక్సిజన్ వంటిదనే చెప్పాలి. హైదరాబాద్ విషయానికి వస్తే హైటెక్ సిటీ, కొండాపూర్, గచ్చిబౌలి మరియు విమానాశ్రయం ఉన్న ప్రాంతాల్లో అభివృద్ధి క్రమంగా పెరుగుతోంది. ఈ ప్రాంతాలతో పోలిస్తే రామోజీ ఫిల్మ్ సిటీ, సికింద్రాబాద్ ప్రాంతాల్లో ఆఫీసులకు అవసరమైన ప్రదేశాల ధరలు తక్కువ. హైదరాబాద్‌లో అపార్ట్‌మెంట్ ధరలు గతంతో పోలిస్తే విపరీతంగా పెరిగినట్టు కనిపిస్తున్నప్పటికీ, ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో అందుబాటు ధరల్లోనే లభిస్తున్నాయి. అదే బెంగళూ రులో ఈ ధరలు వేగంగా పెరిగి ఇప్పుడిప్పుడే స్థిరత్వానికి చేరుకోవడానికి గమనించవచ్చు. బెంగళూరులో గత ఏడాదితో పోలిస్తే ఇళ్ల కొనుగోళ్లు రెండుశాతం వరకు పడిపోగా, అద్దెలు 5-10 శాతం వరకు తగ్గుదల నమోదైంది. గత ఏడాది హైదరాబాద్ లో వెయ్యి నుంచి రెండువేల చదరపు అడుగుల విస్తీర్ణంగల అపార్ట్‌మెంట్ లకు డిమాండ్ 40శాతం పెరిగింది. ముఖ్యంగా డి మాండ్-సరఫరాల మధ్య వున్న వ్యత్యాసమే ఇందుకు ప్రధాన కారణంగా చెబుతున్నారు. ఇదే బెంగళూరు విషయానికి వస్తే ఈ డిమాండ్ ఒక సంతృప్త స్థాయికి చేరుకున్న దని మార్కెట్ నిపుణులు చెబుతున్న మాట.

నిజానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత హైదరాబాద్ క్రమంగా రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి చెందుతూ ప్రస్తుతం టాప్ రియల్ ఎస్టే ట్ హబ్‌గా సుస్థిర స్థానం సంపాదించుకుంది. 2021-24 మధ్యకాలంలో ఆస్తుల విలువ నగరంలో ఏకంగా 45శాతం పెరగడం రియల్టర్ వ్యాపారం బూమ్‌లో ఉన్నదనడానికి ఉదాహరణ.దేశం మొత్తంమీద పరిశీలిస్తే ఇప్పటికీ వాణిజ్య కార్యకలాపాల్లో బెంగళూరుదే అగ్రస్థానం. హైదరాబాద్ గత రెండుమూడేళ్ల నుంచి ఈ విషయంలో వేగంగా పుంజుకోవడం గమనార్హం. దేశవ్యాప్తంగా వాణిజ్య రంగంలో సరఫరాల విషయం లో హైదరాబాద్ వాటా 30శాతంగా వుంది. ఒక నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం, వాణిజ్య కార్యకలాపాలపై ఆధారపడివుంటుంది. ఇవి ఎంత ఎక్కువగా వుంటే అపార్ట్‌మెంట్‌ల వంటి గృ హసముదాయాల ధరలు అంతగా పెరుగుతాయి! ఈ నేపథ్యంలో బెంగళూరు ప్రస్తుతం ఈ కార్యకలాపాల విషయంలో సంతృప్తస్థాయికి చేరుకుంటోంది.

## క్షేత్రస్థాయి వాస్తవం వేరు

విచిత్రమేమంటే జులైసెప్టెంబర్ మధ్య కాలంలో నగరంలో కొత్త వెంచర్లు 54శాతం పడిపోగా, కొనుగోళ్లు 42శాతం క్షీణతను నమోదు చేయడం గమనార్హం. అయితే ఇందుకు రియల్ ఎస్టేట్ రంగ నిపుణులు చెబుతున్న అనేక కారణాల్లో అధిక సరఫరా, హైడ్రా చర్యలు ఉన్నాయి. చెబుతున్న ఈ లెక్కలకు వాస్తవ పరిస్థితులకు అసలు పొంతన వుండటం లేదు. ప్రస్తుతం హైదరాబాద్‌లో అపార్ట్‌మెంట్ ధరలు రూ.కోటికి తక్కువ ఎక్కడా లేదు. కొన్ని చోట్ల చదరపు అడుగు ధర రూ. 10వేలు పలుకుతోంది. సామాన్యులకు ఇవి ఎంతమాత్రం అందుబాటులో లేని ధరలు. ఇంతేసి ధరలు పెట్టి ఎవరు కొనగలుగుతారు? రియల్ ఎస్టేట్ రంగానికి ఊపిరిపోసేది మధ్యతర గతి ప్రజలే. ఐ.టి.రంగం ఈ తరగతి ప్రజల కొనుగోలు శక్తిని పెంచడంతో సొంతింటి కల నెరవేర్చుకోవడానికి వీరు ముందుకు వస్తున్నారు. స్థిరాస్తి ధరలు వీరికి అందుబాటులో ఉన్నంత కాలం, రియల్టర్ వ్యాపారానికి ఎటువం టి ఢోకా వుండదు. అక్రమ లేఅవుట్లు, ఆక్రమించిన స్థ లాల్లో అపార్ట్‌మెంట్‌లు కట్టి అయినకాడికి అమ్ముకొని చేతులు దులుపుకోవడం, నాలాలకు, వరద ప్రవాహాలకు, చెరువుల తీరాల్లో ఎడాపెడా అక్రమ నిర్మాణాలు చేపట్టి చాలామంది రియల్టర్లు అమ్మకాలు జరపడంతో, వీటిని కొనుగోలు చేసిన ప్రజలు ఇప్పుడు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ముఖ్యంగా రియల్ వ్యాపా రం రాజకీయ నాయకులు, రాజకీయాలను శాసించే ధనవంతుల చేతుల్లో వుండటం, అవినీతి అధికార్ల వత్తాసు కూడా తోడవడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం గతంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగింది. కానీ ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం, జలవనరుల పరిరక్షణ, అక్రమ ఆక్రమణలను కూల్చివేయడం, మూసీ ప్రక్షాళన వంటి కార్యక్రమాలను కఠినంగా అమలు చేస్తుండటంతో, కొనుగోళ్లు జరపాలంటే ప్రజల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ దుస్థితికి కారణం రియల్టర్ల దురాశే! వారు చేసిన అక్రమ వ్యాపారం సామా న్యులను ఇబ్బందుల్లోకి నెట్టేయడంతో,కష్టపడి సంపాదించి న డబ్బును సొంతింటి కల నెరవేర్చుకోవడానికి వినియోగించడానికి కూడా భయపడుతున్నారు. ఈ దుస్థితికి దిగజార్చిన పాపం రియల్ వ్యాపారులదే! సంపాదన పట్ల ఆశ వుండవచ్చు...కానీ అది దురాశగా మారితే దాని ఫలితాలు కూడా అంతే దుర్భరంగా వుంటాయి.

## ఎప్పుడూ పరిస్థితులు ఒకేలా వుండవు

గత ప్రభుత్వాలు అక్రమ ఆక్రమణలపై పెద్దగా దృష్టిపెట్టలేదు కాబట్టి అక్రమార్కుల హవా యదేచ్ఛగా నడిచింది. ఎప్పుడూ పరిస్థితులు ఒకే మాదిరిగా వుండవన్నది ఇప్పటికైనా గుర్తిస్తే మంచిది. ఇప్పటికీ హైదరాబాద్ స్థిరాస్థికి డిమాండ్ తగ్గలేదు. కాకపోతే రియల్టర్లు దురాశతో విపరీతంగా ధరలు పెంచేసి మధ్యతరగతి, సామాన్యులకు అందుబాటులో లేని దశకు తీసుకెళ్లారు. అంతేకాదు కొత్తగా కొనుగోళ్లు జరపాలను కున్నవారు, ఆయా వెంచర్లు సరైనవా లేక అక్రమంగా చేపట్టినవా తెలుసుకోలేని దశకు చేరుకున్నారు. ఎందుకంటే వారు చూపించే డాక్యుమెంట్లు సక్రమంగా వున్నట్టు తోచినా వాటిల్లో 'లసుగులు' వుండబోవన్న భరోసా లేకపోవడం ఇందుకు ప్రధాన కారణం.

ప్రస్తుతం ధరలు విపరీతంగా పెరగడానికి ప్రధాన కారణం రియల్టర్లే. ఎంతసేపూ నగరంలో ఎక్కడ ఖాళీ జాగా దొరికితే అక్కడ విపరీతంగా ధరలు పెంచేసి కొనుగోళ్లు జరపడంతో, అపార్ట్‌మెంట్ల ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. దీనివల్ల కలిగినవి రెండు నష్టాలు. ఒకటి ఒక గ్రామంలో ఉండే కుటుంబాలకు సమాన సంఖ్యలో కేవలం 10 లేదా 20 ఎకరాల్లో నిర్మించే అపార్ట్‌మెంట్ల లో నివసించడం. రెండవది నగర విస్తరణ జరగాల్సిన దానికంటే చాలా తక్కువగా జరగడం. ఉదాహరణకు 500 కుటుంబాలు ఒక గ్రామంలో నివసిస్తున్నాయనుకుంటే, ఆ గ్రామం చుట్టూ కనీసం నాలుగువేల ఎకరాల విస్తీర్ణంలో భూములు విస్తరించి వుంటాయి. వీటిల్లో కొన్ని వ్యవసాయ భూములైతే మరికొన్ని పడావు భూములు. ఇదే రియల్ వ్యాపారులు, చుట్టు పక్కల గ్రామాల్లో విస్తారంగా అందుబాటులో ఉన్న భూముల్లో నిర్మాణాలు చేపట్టి అన్ని సదుపాయాలు కల్పించినట్లయితే ఇరుగ్గా కాలుష్యమయంగా వున్న నగరం మధ్య కాకుండా కాలుష్య రహితంగా వుండే అటువంటి ప్రాంతాలకు వెళ్లడానికి జనం ఎంతమాత్రం సందేహిం చరు. రోజులు మారిపోయాయి. అప్పుడు నగరం విస్తరించడమే కాదు, చుట్టుపక్కల గ్రామాలకు సదుపాయాలు పెరిగి, నగరంలోని చెరువులు, కుంటలు, నదీ తీర ప్రాంతాలు ఆక్రమణలకు గురికావు. నగరం కాలు ష్య రహితం కావడమే కాకుండా, పర్యావరణ హితంగా మారుతుంది. అన్నింటికి మించి ధరలు సామాన్యులకు అందుబాటులోకి వస్తాయి. నగరం విస్తరించాలంటే ఇదొక్కటే మార్గం.అధిక లా భాలకోసం అక్రమాలకు పాల్పడి, చెరువులు, కుంటల ప్రాంతాలను ఆక్రమించి ఇళ్ల నిర్మాణం చేపట్టడం వల్లనే హైదరాబాద్ నగరం ఏ చిన్నపాటి వర్షానికి తట్టుకోలేని దుస్థితికి చేరింది. అధికార్ల సహకారం లేకుండా ఇటువంటి అక్రమాలకు పాల్పడటం సాధ్యంకాదు! అందువల్ల కొందరు రియల్టర్ల పాపంలో కొంత భాగం అవినీతి అధికార్లు కూడా మోయక తప్పదు.

అయిన కాడికి ఉన్న ప్రదేశాల న్నింటినీ ఆక్రమించుకుంటూ పోతే, జనసాంద్రత పెరిగి కాలు ష్యం కట్టలు తెంచుకుంటుంది. ఉన్న కొద్ది ప్రదేశంలో ప్రజలకు అన్ని సదుపాయాలు సమకూరడం కష్టం. ప్రస్తుతం హైదరాబాద్ ఆ దశకు చేరుకుంటోంది. బెంగళూరు ఇప్పటికే ఆదశకు చేరుకుంది. ఎప్పుడూ నీళ్లకు ఎటువంటి ఇబ్బందిలేని బెంగళూరు ప్రస్తుతం నీటికొరత, వరదలు వంటి సమస్యలకు గురికావడానికి ప్రధాన కారణం, అక్కడి చెరువులన్నీ ఆక్రమణకు గురికావడమే. అక్కడ ప్రస్తుతం ప్రకృతి సౌందర్యం కాదు, సిమెంట్ భవనాల కృత్రిమ అందాలు రాజ్యమేలుతు న్నాయి. హైదరాబాద్ నగరం ఆ దుస్థితికి చేరకూడదనే ఉద్దేశంతోనే ప్రస్తుత రేవంత్ ప్రభుత్వం అక్రమ కట్టడాల కూల్చివేతలపై దృష్టిపెట్టింది. ఫలితంగా గతంలో కొందరు రియల్టర్లు, అధికా ర్లు చేసిన పాపాల ఫలితం అమాయకులు అనుభవించాల్సి వస్తోంది. కాని ఒక్కటి మాత్రం నిజం అక్రమార్కుల ఆనందం తాత్కాలికమే...నిజాయతీ పరుడు ఎప్పుడూ నిశ్చింతగానే వుంటాడు.

రిపోర్టర్లు కావలెను
గత"20 సంవత్సరముల"నుండి అత్యంత ప్రజాధరణ పొందుతున్న "నేటిధాత్రి" దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల్లో
"స్టాఫ్ రిపోర్టర్లు"మరియు"మండల రిపోర్టర్లు" కావలెను
ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెంబర్లు: 9908658888 8297779999




నిఖార్సయిన వార్తల నిజరూపం

# నేటిధాత్రి
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY






శనివారం 05-10-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 158 రూ॥ 6.00




## తెలంగాణ సహాయ నిధికి భారీ విరాళం



6 లో



## రేవంత్ రెడ్డి మొనగాడు కాదు... మోసగాడు

- రేవంత్ రెడ్డికి రైతులు, ప్రజలు అంటే పట్టింపు లేదు
- రుణమాఫీ చేయడంలో రేవంత్ సర్కార్ విఫలం
- తొర్రూరు రైతు ధర్నాలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు



**మహబూబాబాద్, నేటిధాత్రి :**
పది నెలల ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డికి రైతులు, ప్రజలు అంటే పట్టింపు లేదు.. ఆయన మొనగాడు కాదు మోసగాడు అని తేలిపోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు రైతు ధర్నాలో హరీశ్ రావు పాల్గొని ప్రసంగించారు. రుణమాఫీ చేయడంలో రేవంత్ సర్కార్ విఫలమైంది. కొమరెల్లి మల్లన్న, యాదాద్రి, భద్రాద్రి, సమ్మక్క - సారలమ్మ మీద ఒట్టు పెట్టి మొనగాడు లెక్క మాట్లాడిండు. కానీ ఇప్పుడు ఆయన మోసగాడు అని తేలిపోయింది. రైతు బంధు, రుణమాఫీ, పింఛన్లు, మహాలక్ష్మి అన్ని చేస్తా అన్నాడు. ఇప్పుడు

6 లో



## చట్టం నుంచి నాకు ఎలాంటి మినహాయింపులు వద్దు

### సీఎం రేవంత్‌కు కేవీపీ లేఖ

**డెస్క్, నేటిధాత్రి :**
సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కేవీపీ రామచంద్రరావు స్పందించారు. ఈ మేరకు శుక్రవారం అయన సీఎంకు లేఖ రాశారు. అజీజ్ నగర్‌లో తన బంధువుల పేరు మీద ఉన్న ఫామ్ హౌస్‌కు అధికారులను పంపించాలని కోరారు. 'ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో మా నిర్మాణం ఉంటే మార్క్ చేయించండి. మా సొంత ఖర్చులతో ఆ నిర్మాణాలను కూల్చి వేస్తామని మీకు హామీ ఇస్తున్నాను. చట్టం నుంచి నాకు ఎలాంటి మినహాయింపులు వద్దు.' అని కేవీపీ స్పష్టం చేశారు.

## 20 లక్షల మందికి రుణమాఫీ అందలేదు



- రుణమాఫీ కాలేదని వ్యవసాయ మంత్రే చెప్పారు
- సీఎం బండారం మరోసారి బట్టబయలైంది
- 100% రుణమాఫీ పూర్తి చేశామన్నది డొల్లమాటలే
- రాబందు ప్రభుత్వంతో రైతులకు ప్రయోజనం లేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విటర్ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. 20 లక్షల మందికి రుణమాఫీ అందలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించడంతో సీఎం బండారం మరోసారి బట్టబయలైందని కేటీఆర్ అన్నారు. 100% రుణమాఫీ పూర్తి చేశామన్న ముఖ్యమంత్రి

6 లో

## పార్టీ శ్రేణులతో జగన్మోహన్ రెడ్డి వరుస సమావేశాలు

### రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపై చర్చ



**అమరావతి, నేటిధాత్రి :**
వైసీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి గత మూడు రోజులుగా పార్టీ శ్రేణులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. తాజాగా పార్టీ సీనియర్ నేతలతో జగన్ తాడేపల్లిలో సమావేశమై రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఏయే జిల్లాల్లో ముఖ్య నాయకులు పార్టీ వీడారు, రానున్న రోజుల్లో పార్టీని వీడనున్న నేతలు ఎవరనే విషయాన్ని జగన్ సీనియర్లను అడిగి తెలుసుకున్నట్లు తెలుస్తోంది. వీలైనంతవరకు పార్టీని వీడకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. మరోవైపు పార్టీలో మండలస్థాయి నాయకుల నుంచి జిల్లా స్థాయి నాయకుల వరకు చాలామంది అసంతృప్తితో ఉన్నారనే విషయాన్ని నాయకులు జగన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. సీనియర్ నేతలు కొందరు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని, దీంతో క్షేత్రస్థాయి కేడర్ సైతం ముందుకు రావడం లేదని చెప్పగా.. ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని ప్రోత్సహించాలని, యాక్టివ్‌గా ఉండే నాయకులకు పార్టీలో పదవులు ఇద్దామని జగన్ చెప్పినట్లు చర్చ జరుగుతోంది. అదే విధంగా పార్టీ అంతర్గత వ్యవహారాలపై సీనియర్ నేతలతో జగన్ చర్చించారట. కూటమి ప్రభుత్వంపై విమర్శల విషయంలో వేగం పెంచాలని జగన్ సీనియర్ నేతలతో చెప్పినట్లు తెలుస్తోంది. ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగేలా అవసరమైతే అసత్య ప్రచారానికి వెనుకాడవద్దని దిశానిర్దేశం చేశారనే ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతానికి కూటమి ప్రభుత్వంపై ప్రజలు సంతృప్తిగానే ఉన్నట్లు వైసీపీలోనే కొందరు సీనియర్ల చర్చించుకుంటున్న నేపథ్యంలో.. ప్రభుత్వాన్ని టార్గెట్ చేయాలని, ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కాకపోయినా హామీల విషయంలో విఫలమైందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని జగన్ చెప్పారట. లడ్డూ వివాదంలో వైసీపీ

6 లో

## మంథని పట్టణంలో మంత్రి శ్రీధర్ బాబు ఆకస్మిక పర్యటన



**పెద్దపల్లి జిల్లా, నేటిధాత్రి :**
మంథని మున్సిపల్ పరిధిలోని ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి తెలంగాణ ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి

6 లో

## 13 ఎలక్ట్రానిక్ బస్సులను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**నిజామాబాద్ జిల్లా, నేటిధాత్రి :**
నిజామాబాద్ జిల్లా ప్రజలకు అందుబాటులోకి ఎలక్ట్రానిక్ బస్సులు వచ్చేసాయి, నిజామాబాద్ రీజినల్ కు మొత్తం 64 బస్సులు రానుండగా మొదటి విడతగా 13 ఎలక్ట్రానిక్ బస్సులు నిజామాబాద్ డిపోకు చేరుకున్నాయి. నిజామాబాద్ బస్ స్టేషన్ లో ఈరోజు శుక్రవారం 13 బస్సులను రవాణా, బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభిం చారు. అనంతరం ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ధనుపాల్ సూర్య నారాయణ, భూపతి రెడ్డిలతో కలిసి ఆయన బస్సులో ప్రయాణించారు...








## కొండా సురేఖను వదిలే ప్రసక్తి లేదు

### అక్కినేని అఖిల్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై స్పందించారు నాగార్జున కొడుకు అక్కినేని అఖిల్. కొండా సురేఖ మాట్లాడిన మాటలు

6 లో




## ధరణి పోర్టల్ రద్దు.. త్వరలో కొత్త చట్టం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, నేటిధాత్రి :**
ధరణి పోర్టల్ ను రద్దు చేసి త్వరలో ఆర్ఓఆర్ చట్టం తీసుకు వస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈ నెలాఖరులోగా అమల్లోకి తెస్తామని చెప్పారు. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండే విధంగా రూపొందించాం.. ప్రజల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుంటాం.. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్స్ ను గాలికి వదిలేసింది.. పూర్తైన ఇండ్లను దసరా లోపు పేద ప్రజలకు అందజేస్తామని

6 లో



## జీవో నెంబర్ 99పై స్టే విధించాలి

### హైడ్రాపై హైకోర్టుకు కేఏపాల్

**హైదరాబాద్, నేటిధాత్రి :**
రాష్ట్రంలో హైడ్రా కూల్చివేతలపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. జీవో నెంబర్ 99పై స్టే విధించాలంటూ ప్రజాశాంతి

6 లో

## తెలంగాణ రాష్ట్రంలో రెండ్రోజులు వానలు

### పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ..!!

**హైదరాబాద్, నేటిధాత్రి :**
రాష్ట్రంలో రెండ్రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ను జారీ చేసింది. శుక్రవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-

6 లో



## పవన్ కళ్యాణ్ వేషం, భాష మారిపోయాయి

- అధికారం వచ్చిన తర్వాత పవన్ లో మార్పులు
- ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

6 లో

## త్వరలో పట్టాలెక్కనున్న హైడ్రోజన్ రైలు

### పలు మార్గాల్లో రైళ్ళను నడపడానికి ప్రణాళిక సిద్ధం


**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
భారత్‌లో హైడ్రోజన్‌తో నడిచే రైళ్లు త్వరలో పట్టాలెక్కనుంది. ఈ క్రమంలో.. జర్మనీకి చెందిన రైలు భద్రతకు సంబంధించి సేఫ్టీ ఆడిట్ నిర్వహించనుంది. ఈ రైలు ట్రయల్ రన్ డిసెంబర్ 2024లో ప్రారంభమవుతుందని సమాచారం. జర్మనీ, ఫ్రాన్స్, స్వీడన్, చైనాలో హైడ్రోజన్ రైళ్లు నడుస్తున్నాయి. ఈ క్రమంలో భారత్ కూడా ఈ జాబితాలో చేరనుంది. హైడ్రోజన్

6 లో

నేటిధాత్రి
# జిల్లాల అనుబంధం
05-10-2024 శనివారం

# కథలాపూర్‌లో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**నేటిధాత్రి, కథలాపూర్ :**
గత 23 సంవత్సరాలుగా గణేష్ భవానిమిత్ర మండలి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఈరోజు రెండవ రోజు అమ్మవారు గాయత్రీ దేవి అలంకారంలో దర్శించారు ఈ కార్యక్రమంలో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో కుంకుమార్చనలు పంచామృతాభిషేకాలు భవానీ మాతకు సమర్పించారు. అలాగే వివిధ నైవేద్యాలతో అమ్మవారిని సేవించారు ఈ కార్యక్రమం చాలా కన్నుల పండుగ నిర్వహించారు ఈ కార్యక్రమంలో



మహిళలు అమ్మవారి దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానాన్ని పెంపొందించేందుకు యోగా దోహదపడుతోంది

**బార్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్**

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
జ్ఞానాన్ని పెంపొందించేందుకు యోగా దోహదపడుతుందని బార్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ తెలిపారు. శుక్రవారం ఉదయం జిల్లా కేంద్రంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో శ్రీ పరివార్ యోగ గురువు యాసోజు మాధవచారి ఆధ్వర్యంలో 14 సంవత్సరాల లోపు బాల బాలికల కు వ్యక్తిత్వ, వికాస నైపుణ్యత పై జరుగుతున్న శిక్షణ తరగతులను పరిశీలించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరికి యోగా సాధన తప్పనిసరిగా చేయాలన్నారు. యోగా శారీరక దృఢత్వాన్ని అందిస్తుందన్నారు. ఇది మీ మనస్సు , శరీరానికి ప్రశాంతత మరియు శాంతిని కలిగిస్తుందన్నారు. ఆందోళన, నిరాశ, నొప్పి వంటి రుగ్మ



తలకు సహాయపడుతుందన్నారు. తమ లక్ష్యాలను చేరుకోవాలంటే బాల్యం నుండే యోగ అలవాటు చేసుకోవాలని, ప్రధానంగా చెడు అలవాట్లతో పాటు సెల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలని బాల, బాలికలకు సూచించారు. త్వరలోనే బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా సాధనకు సిద్ధమవుతున్నామని తెలిపారు. మాధవచారి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం బాల బాలికలకు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాధకులు తాటి వెంకన్న, బొడ్డు వంశీకృష్ణ, సామంతుల శ్యామ్, ఎర్రం సతీష్ కుమార్, వేషాల రవీందర్, బడితల రమేష్, శేఖర్ నాని, తోపాటు బాల సాధకులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించేదెప్పుడో...?

- ➤దసరా తరువాత నిరవధికంగా బంద్ చేయడానికి ప్రైవేట్ డిగ్రీ కళాశాలల నిర్ణయం
- ➤రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రైవేట్ డిగ్రీ కళాశాలల వైస్ ప్రెసిడెంట్ అయాచితుల జితేందర్‌రావు





**వేములవాడ, నేటిధాత్రి :**
ప్రైవేట్ కళాశాలల్లో విద్యను అభ్యసిస్తున్న పేద, మధ్య తరగతి విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ (బోధనా రుసుం) విడుదల కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వాలు ఫీజు రీయింబర్స్ మెంట్, ఉపకార వేతనాలను విడుదల చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నాయి. ప్రభుత్వం అందజేసే ఫీజు రీయింబర్స్‌మెంట్‌పైనే ఆధారపడి ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు అర్హతగల విద్యార్థులకు ఉచిత విద్యా బోధన చేస్తున్నాయి. ఇందుకుగాను బోధనకు అయ్యే ఖర్చులన్నీ యాజమాన్యాలు భరిస్తున్నాయి. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేస్తే చేసిన అప్పులతోపాటు తమ ఖర్చులకు ఇబ్బందులు ఉండవని సంవత్సరాల తరబడి వేచి చూస్తున్నాయి. అయినా ప్రభుత్వాల నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఆయా కళాశాలల యాజమాన్యాలు దసరా తర్వాత నిరవధికంగా బంద్ చేయడానికి ప్రైవేట్ డిగ్రీ కళాశాలల రాష్ట్ర అసోసియేషన్ నిర్ణయం మేరకు దసరా లోపు ఫీజ్ బకాయిలు చెల్లించకుంటే లేదా ఫీజ్ బకాయిలపై ముఖ్యమంత్రి నుండి స్పష్టమైన హామీ వచ్చేవరకు శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని అన్ని ప్రైవేటు డిగ్రీ కళాశాలలు దసరా సెలవులు పూర్తి అయిన కళాశాలలు తెరవకూడదని నిర్ణయించామని ఇదే విషయాన్ని యూనివర్సిటీ అధికారులకు కూడా తెలుపుతామని శాతవాహన యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల సంఘం అధ్యక్షులు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి శ్రీపాద నరేష్ మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రైవేట్ డిగ్రీ కళాశాలల వైస్ ప్రెసిడెంట్ అయాచితుల జితేందర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు.

# మృతిని కుటుంబనికి బియ్యం అందజేత

**అంబెద్కర్ యూత్ సభ్యులు, మండల బిజేవైఎం అధ్యక్షులు**



**డెస్క్, నేటిధాత్రి :**
సిద్దిపేట జిల్లా గాజ్వెల్ నియోజకవర్గం కుకునూర్ పల్లి మండలం తిప్పారం గ్రామనికి చెందిన తుడుం శ్రీ కాంత్ %ం%/ఓ ఆశయ్య మరణించడం జరిగింది, తులము శ్రీకాంత్ గారి దశదినకర్మ సందర్భంగా బీజేవైఎం అధ్యక్షుడు విశాల నవీను 25 కిలోల బియ్యం అందజేయడం జరిగింది, అదేవిధంగా మిత్రులు అంబేద్కర్ యూత్ సభ్యులు సాయికుమార్,చందు నవీన్ బాబు ప్రభు ప్రవీణ్ చిన్న కరుణాకర్ , 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది, నవీన్ మాట్లాడుతూ మా మధ్యలో ఉ ఒడేవాడు పటాస్గా మరణించడం బాధాకరమని శ్రీకాంత్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

**తొర్రూర్ సిఐ జగదీష్**



**తొర్రూర్ (డివిజన్), నేటిధాత్రి:**
యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలనీ తొర్రూర్ సిఐ జగదీష్ అన్నారు. దసరా పండుగ సంబరాల్లో భాగంగా గురువారం మండలంలోని వెల్లి కట్టే గ్రామంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఈ మధ్య రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కానిస్టేబుల్ విజేందర్ క్రీడాకారుడు అతనికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రీడలు మానసికోల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహదపడతాయని, క్రీడాకారులు గెలుపు, ఓటములు సమానంగా భావించి, క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యువతను ప్రోత్సహించి, యువత చెడు దారి పట్టకుండా క్రీడలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉపేందర్, క్రీడాకారులు పోసాని సంతోష్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నరు.

# కబడ్డీ అసోసియేషన్‌ను రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా నిలిచేలా కృషి చేస్తా

**వెలిచాల రాజేందర్ రావు**

**కరీంనగర్, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ను తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్ వన్ గా నిలిచేలా శాయశక్తుల కృషి చేస్తానని కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఇటీవల కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ గా ఎన్నికైన వెలిచాల రాజేందర్ రావును కరీంనగర్లోని వారి నివాసంలో శుక్రవారం జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారు రాజేందర్ రావును సన్మానించి అభినందనలు తెలిపారు. అలాగే కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులను రాజేందర్ రావు సత్కరించారు. ఈసందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో అత్యధికంగా కబడ్డీ టోర్నమెంట్లు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ పెడుతానని పేర్కొన్నారు. అదేవిధంగా కబడ్డీ



అసోసియేషన్ కు అత్యుత్తమంగా గౌరవం పెంపొందించేలా పనిచేస్తానని, అందుకు తగ్గ ప్రతిఫలం వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే కరీంనగర్ కబడ్డీ అసోసియేషన్ ను ఉత్తమంగా తీర్చిదిద్ది మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు వచ్చేలా సహకరిస్తానని చెప్పారు. ఎల్లప్పుడూ ప్రతినిధులకు అందుబాటులో ఉంటానని, కరీంనగర్లో అత్యధికంగా మ్యాచ్‌లు నిర్వహించేలా ఒక ప్రణాళికతో ముందుకు సాగుతానని వెలిచాల రాజేందర్ రావు తెలిపారు. రాబోయే రోజుల్లో అందరం కలిసి అసోసియేషన్ అభివృద్ధికి ప్రత్యేక కృషిచేద్దామని పేర్కొన్నారు. ఈసమావేశంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు అమిత్ కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్ రావు, కాంగ్రెస్ నేత తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కాబట్టి అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మల్లేశం గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సుధాకర్, జాయింట్ సెక్రటరీ రామనంద తీర్థ, రెఫరీ బోర్డు చైర్మన్ వీరన్న, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు వంతడుపుల శ్రీనివాస్, కార్యదర్శి యూనుస్ పాషా, ప్రతినిధులు, సీనియర్ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వే భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22 వ వార్డులో జరుగుతున్న ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పిలవ రాజయ్య, తోట సుగుణ ల గృహాల్లో జరుగుతున్న సర్వే ప్రక్రియలో కుటుంబ సభ్యుల వివరాలు నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గణపురం మండలంలోని బుర్రకాయలగూడెం, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డును పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసి సర్వే చేపట్టినట్లు తెలిపారు. సర్వేలో కుటుంబంలోని మహిళ పేరు, భర్త, పిల్లల వివరాలు, ఆధార్ కార్డు నెంబర్లు, ప్రస్తుత వయస్సు తదితర వివరాలు సేకరిస్తున్నామని అన్నారు. ప్రతి కుటుంబం యొక్క సమగ్ర వివరాలకు సంబంధించిన షీట్ ప్రత్యేకంగా ఉండాలని ఆయన సూచించారు.



బుర్రకాయలపల్లిలో 161 గృహాలు, మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు లో 181 గృహాల్లోని ప్రజల సమాచారం సేకరణ చేస్తున్నామని అన్నారు. సర్వే సమగ్రంగా జరగాలని ప్రతి ఇంటిని నుండి కచ్చితమైన తప్పులు లేకుండా సమాచారం సేకరించాలని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి తప్పులకు తావు లేకుండా కుటుంబ సభ్యుల వివరాలు సమగ్రంగా నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. ప్రతి ఒక్కరూ అధికారులకు అవసరమైన సమాచారం ఇచ్చి సహకరించాలని సూచించారు. ఈ పైలట్ సర్వే ప్రక్రియ 7వ తేదీ వరకు నిర్వహించి వెంటనే ఆన్లైన్ ప్రక్రియ చేపట్టాలని నోడల్ అధికారిని ఆదేశించారు. సర్వేలో ఎటువంటి సందేహాలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ఆర్డీవో మంగీలాల్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, తహసిల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు


**వనపర్తి నేటిధాత్రి :**
వనపర్తి పట్టణంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి 65 వ జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో పట్టణ బీ ఆర్ ఎస్ అధ్యక్షులు పలస రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వనపర్తి నియోజకవర్గంలో వనపర్తి పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి కే సీఆర్ సహకారంతో రోడ్ల విస్తరణ చెరువులు ఎస్పీ కార్యాలయం కలెక్టరేట్ కార్యాలయం మార్కెట్ యార్డ్ పాత గంజిలో సమీకృత వ్యాపార సముదాయం నిర్మాణం అనేక సంక్షేమ



కార్యక్రమాలు చేపట్టా రనిని గుర్తు చేశారు. అనంతరం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో పండ్లు బ్రెడ్ లు రోగులకు పంపిణీ చేశారు పుట్టినరోజు వేడుకలలో మున్సిపల్ మాజీ చైర్మన్ గట్టు యాదవ్ మీడియా సెల్ ఇంచార్జ్ నందిమల్ల అశోక్ పరంజ్యోతి డాక్టర్ డానియల్ సూర్యవంశీ గిరి చిట్యాల రాము గాడిదల మోహన్ హేమంత్ ముదిరాజ్ బీ ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు . ఈ సందర్భంగా మాజీ మంత్రి విదేశాల్లో ఉన్న నిరంజన్ రెడ్డికి ఫోన్ ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం

- ➤సర్కారు బడిని కాపాడుకుందాం....
- ➤మండల విద్యాధికారికి ఘనంగా సన్మానం....



**చేర్యాల, నేటిధాత్రి :**
మండల విద్యాధికారిగా రెండవసారి ఇటీవల కాలంలో బాధ్యతలు చేపట్టిన రచ్చ కిష్టయ్య ని కత్తుల భాస్కర్ రెడ్డి, ఎర్రగుంట్ల ప్రభాకర్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ, సర్కారు బడిని కాపాడుతూ ఎంఎన్ఓ గా మండల నోడల్ ఆఫీసర్ గా బాధ్యతలు నిర్వహిస్తూనే పాఠశాల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపుతూ ఇటీవల కాలంలో మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన శుభసందర్భంగా రచ్చ కిష్టయ్య సారు గారి సేవలను కొనియాడారు.

# హెచ్ఐవి ఎయిడ్స్‌పై కళాకారుల ప్రదర్శన

**జమ్మికుంట, నేటిధాత్రి :**
హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిని 2030 వరకు నియంత్రణ చేయాలని ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నటరాజ్ కళాజాత బృందం చే జమ్మికుంటలో అవగాహనకల్పించారు .జమ్మికుంట మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా సమీపంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై నటరాజ్ కళాబృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాటల ద్వారా హెచ్ఐవీ వైరస్ సోకడం వల్ల జరిగే నష్టాల గురించి వివరించారు. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాప్తి చెందే విధానం, క్షణిక ఆవేశంలో చేసే తప్పులవల్ల కుటుంబం చిన్న భిన్నమై ఎదుర్కొనే ఇబ్బందులను గురించి వివరించారు. హెచ్ఐవి ఎయిడ్స్ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి నిధులను





విడుదల చేయడంతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ప్రజలందరూ హెచ్ఐవి పై అవగాహన కలిగి ఉండి వ్యాధి దశ అభివృద్ధి చెందక ముందే అవసరమైన మందులు ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, హెచ్ఐవి బారిన పడినవారు క్రమం తప్పకుండా 6 నెలలకు ఒకసారి పరీక్షలు చేయించుకుంటూ మందులు వాడాలని సూచించారు. తప్పనిసరి పరిస్థితి అయితే సంబంధించిన కండోమ్ ప్యాకెట్లను ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు నాయక్, శంకర్, నవ్య,రవి తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ టీన్స్ ఆధ్వర్యంలో మట్టి దుర్గామాత విగ్రహం

**ఇబ్రహీంపట్నం, నేటిధాత్రి :**
వర్షకొండలో గత మూడు సంవత్సరాలుగా ముదిరాజ్ టీన్స్ ఆధ్వర్యంలో చిన్ని పిల్లలే మట్టితో దుర్గా మాత విగ్రహాన్ని స్వంతంగా తయారు చేసుకొని నిష్ఠగా కొలుస్తున్నారు నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు ఉత్సవాల్లో భాగంగా ప్రతీ ఏటా మట్టి దుర్గామాత విగ్రహం వద్ద అన్న ప్రసాద వితరణ కూడా చేస్తున్నారు పిల్లలందరూ 9 నుండి 13 సంవత్సరాల లోపు వారే



కావడం గమనార్హం పిల్లలను అందర్నీ చూసి గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు

# కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల అమలులో విఫలం

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య ఓబిసి మోర్చా అర్బన్ అధ్యక్షులు నాంపల్లి కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరన్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు కన్నం యుగంధర్ బిజెపి సభ్యత్వ జిల్లా సహ ప్రముఖ దొంగల రాజేందర్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో విఫలం చెందిందని అన్నారు హైడ్రా పేరుతో రాష్ట్రంలో పరిపాలన మొత్తం స్తంభించిందని



అన్నారు సభ్యత నమోదు ప్రక్రియలో ప్రజల ముందుకు వెళ్ళినప్పుడు ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పై వున్న వ్యతిరేకత స్పష్టంగా కనబడుతుందని అన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ప్రజలు రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కంబాల రాజయ్య చాంద్రా హరీష్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించిన 200 మందికి జైలు

**డెస్క్, నేటిధాత్రి :**
నగరంలో మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించే వారికి చోటు లేదని, బాధితులు ధైర్యంగా షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయాలని సిటీ మహిళా భద్రత డీసీపీ దార కవిత సూచించారు. ఇటీవల గణేష్ నిమజ్జనం సందర్భంగా ఖైరతాబాద్‌లోని బడా గణేష్, ఇతర రద్దీగా ఉండే గణేష్ మండపాలు, నిమజ్జనం సమయంలో మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న 996 మందిని షీ టీమ్స్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. అందులో 200 మందికి మూడు రోజుల పాటు జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ. 1050 జరిమానాను విధిస్తూ కోర్టు తీర్పు చెప్పిందని ఒక ప్రకటనలో వివరించారు. మిగతా వారికి వారి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. రద్దీ ప్రాంతాలలో మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తే ఎవరు చూడరనే భావనలో ఉండేవారు తమ మైండ్‌సెట్‌ను మార్చుకోవాలని, షీ టీమ్స్ నిఘా నిరంతరం కొనసాగుతుందని డీసీపీ హెచ్చరించారు.

# వేమనపల్లి మండలంలో కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



**బెల్లంపల్లి, నేటిదాత్రి :**
బెల్లంపల్లి నియోజకవర్గం వేమనపల్లి మండలానికి చెందిన బిఆర్ఎస్ ప్రధాన నాయకులు నేడు వేమనపల్లి మాజీ జడ్పీటీసీ ఆర్ సంతోష్ కుమార్, వేమనపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ లోకి చేరారు.ఎంపీపీ ఆకుల లింగా గౌడ్ అంబాల శ్రీనివాస్ స్కూల్ కమిటీ చైర్మన్ ములకలపెట్ సంతోష్ చిరంజీవి, జుమ్మిడా శంకర్ దున్న పవన్, ఎడ్ల రూదేష్, కోండ్ర సత్యం, అల్లూరి బక్కయ్య, దసనాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కైరి రాజేష్ గౌడ్,తాల్ల తిరుమలేష్ గౌడ్ సంతోష్ గౌడ్, తాల్ల రామగౌడ్ రాజగౌడ్,మహేష్ గౌడ్సం.తోష్ గౌడ్ రాకేశ్ గౌడ్. రాకేశ్ గౌడ్. సాయి గౌడ్ కిస్టయ.ఆంజన్న.శ్రీను వెంకటేశ్ మహేశ్వర గౌడ్ లతో పాటు రెండు గ్రామాలకు చెందిన సుమారు 300 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది.మాజీ ఎంపీపీ ఆకుల లింగాగౌడ్ మాట్లాడుతు నా రాజకీయ ఎదుగుదలకు తోడ్పడింది మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ మళ్ళీ నేను కాంగ్రెస్ పార్టీ కి రావడం సొంత ఇంటికి వచ్చినట్టు ఉంది, నాడైనా నేడైనా అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో మాత్రమే సాధ్యం అని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలుచేస్తున్న పథకాలు ఎంతో గొప్పవని, వేమనపల్లి మండలంలో రుద్రభట్ల సంతోష్ కుమార్ నాయకత్వంలో పని చేయడానికి సంతోషిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నీల్వాయి తాజా మాజీ సర్పంచ్ గాలి మధు, మాజీ సర్పంచ్ వి. తిరుపతి రెడ్డి, దస్నాపూర్ మాజీ సర్పంచ్ కొమురం రమేష్, చెన్నూరి పురుషోత్తం, నెండుగురి మధుసూదన్, తాళ్ల వెంకటేష్ గౌడ్ వేమనపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పాపయ్యపల్లిలో డిజిటల్ సర్వే



**జమ్మికుంట, నేటిధాత్రి :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కుటుంబ డిజిటల్ కార్డుల జారీలో భాగంగా హుజరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలంలో గల పాపయ్యపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 3 నుండి ఏడో వరకు నాలుగు బృందాలుగా అధికారులు ఏర్పాటు ఇంటింటికి తిరుగుతూ సర్వే నిర్వహిస్తున్నారు. సర్వేలో భాగంగా ఇంటి యజమానురాలితోపాటు సభ్యులకు సంబంధించిన వివరాలను తప్పులు లేకుండా నమోదు చేస్తున్నారు. వారికి ఉన్న ఆరోగ్య కార్డులు ఇతర వివరాలు నమూనా పత్రాలలో పొందుపరుస్తున్నారు. రేషన్ కార్డు సంఖ్య సహా ఆరోగ్య సమాచారాన్ని సమగ్రంగా తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. దీనికి తోడు పింఛన్ లబ్ధిదారుడు ,స్వయం సహాయక సంఘం సభ్యులు, రైతు భరోసా, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ తో పాటు అన్ని వివరాలను సేకరించడం జరుగుతుంది. కుటుంబానికి సంబంధించిన అన్ని వివరాలు సేకరించిన అనంతరం కార్డు పై ప్రత్యేకమైన నెంబర్ను కేటాయించడం జరుగుతుందని ఈ పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్కు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు.

## గుంతలు పడ్డ డ్రైనేజీలను,రోడ్లను మరమ్మత్తులు చేయడంలో
# నగరపాలక సంస్థ అధికారుల విఫలం సిపిఐ



కరీంనగర్, నేటిధాత్రి:
గుంతలు పడ్డ రోడ్లను, డ్రైనేజీలను మరమ్మత్తులు చేయడంలో నగరపాల సంస్థ అధికారులు ఘోరంగా విఫలం చెందారని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి,సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజులు విమర్శించారు. కరీంనగర్ లోని ఎన్టీఆర్ విగ్రహం నుండి శ్రద్ధ ఇన్ బంకెట్ హాల్ వైపు వెళ్ళు రోడ్డు గుంతలు పడిందని డ్రైనేజీ గుంతలు పడి వాహనాలు వెళ్లలేని దుస్థితి ఏర్పడిందని, ప్రజలు నడవలేని దుస్థితి ఉందని గత సంవత్సరానికి పైగా గుంతలు పడ్డ డ్రైనేజీని మరమ్మత్తులు చేయడంలో మున్సిపల్ అధికారులు ఘోరంగా విఫలం చెందారని కళ్ళుండి చూడలేని కబోదిల్ల వ్యవహరించడం సిగ్గుచేటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం రోజున గుంతలు, పడ్డ రహదారి, డ్రైనేజీలను సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో సందర్శించారు. ఈసందర్భంగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజులు మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో అనేక డివిజన్లలో రోడ్ల మరమ్మత్తులు, డ్రైనేజీ మరమ్మత్తులు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఏళ్ల తరబడి ఇబ్బందులు ఉన్న పట్టించుకునే నాధుడు కరువయ్యాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇవే కాకుండా చాలాచోట్ల స్మార్ట్ సిటీ రహదారులను గుంతలుగా తవ్వేసి సంవత్సరం పైగా వదిలేశారని ఎన్నిసార్లు మున్సిపల్ మేయర్, అధికారులకు చెప్పిన పెడచెవిన పెడుతున్నారే తప్ప పనులు చేయించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మురికి కాల్వలు మరమ్మత్తులు చేయకపోవడం వల్ల దుర్వాసన వెదజల్లి ప్రజలు నానా ఇబ్బందులు గురవుతున్నారని ఆరోపించారు. ప్రతిరోజు అధికారులు మేయర్, కార్పొరేటర్లు, స్మార్ట్ సిటీ కరీంనగర్లో తీసుకువచ్చి అభివృద్ధి చేశామని గొప్పలు చెబుతున్నారు తప్ప గుంతలు పడ్డరోడ్ల మరమ్మత్తులు చేయడం లేదని ఆక్రోషం వ్యక్తం చేశారు. నగరంలో అభివృద్ధి పనులకు కేటాయించే నిధులు కూడా కేటాయించకపోవడం వల్ల కాంట్రాక్టులకు పెండింగ్ బిల్లులు ఇవ్వకపోవడంతో వారు కూడా పనులను నిలిపివేశారని వెంటనే కాంట్రాక్టర్లతో మున్సిపల్ అధికారులు చర్చలు జరిపి వారికి ఇవ్వాల్సిన బిల్లులను వెంటనే ప్రభుత్వం ద్వారా ఇప్పించాలని వారు కోరారు. మున్సిపల్ అధికారులు వెంటనే పెండింగ్ పనులను పూర్తి చేయాలని, మధ్యలోనే పనులను వదిలేసి వెళ్లిన స్మార్ట్ సిటీ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని లేకుంటే నిలిచిన పనులకు మళ్ళీ టెండర్లు పిలిచి త్వరితగతిన పనులు చేపట్టాలని కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు చెంచాల మురళి, శ్రీకాంత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ తరువాతే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి



కరీంనగర్, నేటిధాత్రి:
వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తున్న రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం కరీంనగర్ లో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేపట్టకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టడమంటే మాదిగలను మోసం చేయడమే అన్నారు. సుప్రీం కోర్టు ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ మీద రాష్ట్రాలకు అధికారం ఇస్తూ తీర్పు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేసే విధంగా వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగాల నియామకాలు చేయడం మాదిగలను వంచించడమే అన్నారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో మొదట తనే వర్గీకరణ అమలు చేస్తాను అని, అవసరం ఐతే గెజిట్ తీసుకువచ్చి వర్గీకరణ అమలు చేస్తాను అని చెప్పి ఈరోజు మాటలు మార్చడం దారుణమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగల ద్రోహిగా వ్యవహరిస్తూ , మాలలకు కొమ్ముగాస్తుందన్నారు ఇది రేవంత్ రెడ్డి మోసపూరిత వైఖరికి నిదర్శనం. వర్గీకరణ వెంటనే అమలు చేయాలి లేని పక్షంలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఈనెల 9వ తేదిన అంబేద్కర్ విగ్రహం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నల్ల జెండాలతో మాదిగల నిరసన ర్యాలీ పెద్ద ఎత్తున చేపడతామన్నారు. ఈర్యాలీకి జిల్లా నుంచి ప్రతి గ్రామం నుండి మాదిగ మాదిగ ఉప కులాలు జాతి లక్ష్యం కోసం తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రుద్రారం రామచందర్ మాదిగ, ఎమ్ఎస్పి జాతీయ నాయకులు బోయిని కొమురయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కనకం అంజిబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రెనుకుంట్ల సాగర్ మాదిగ, ఎమ్ఎస్పి నాయకులు దండు అంజయ మాదిగ, తడగొండ శంకర్ మాదిగ, అంబల మధునయ్య మాదిగ, చెంచాల నవీన్ మాదిగ, బెజ్జంకి నరేష్ మాదిగ, గంగాధర రవి మాదిగ, చిలుముల లక్ష్మణ్ మాదిగ, గడ్డం కొమురక్క మాదిగ, పర్లపెల్లి తిరుపతి మాదిగ, సీపల్లి నరేష్ మాదిగ, కన్నం నర్సయ్య మాదిగ, కథ మల్లయ్య మాదిగ, జిల్లాల రమేష్ మాదిగ, కనుకుంట్ల శ్రీనివాస్ మాదిగ, కొమ్ముల రాజమల్లు మాదిగ, నక్క లక్ష్మణ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ విద్యార్థిని సన్మానించిన
# నవ చైతన్య యువజన సంఘం

గుండాల
(భద్రాద్రికొత్తగూడెం జిల్లా),
నేటిధాత్రి :
గుండాల మండలం పాలగూడెం గ్రామానికి చెందిన వజ్జ వీర కుమారి వైద్య విద్య ఎంబిబిఎస్ లో సీటు సంపాదించడం గర్వకారణమని పట్టుదలతో చదివి ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని వక్తలు ఆకాంక్షించారు. ఎంబిబిఎస్ పూర్తయ్యే వరకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. మారుమూల ప్రాంతమైన గుండాల



మండలంలో యువత నైపుణ్యాన్ని వెలికితీయడానికి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,యూత్ ఇల్లందుల నరసింహులు, గడ్డం లాలయ్య, అజ్జు,కందుకూరి సంతోష్, సతీష్, సునీల్,వినయ్,సతీష్, ప్రశాంత్, మహేష్,ఆజాద్,తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ బాధితుడుకి ఆర్థిక సాయం చేసిన
# దుబాయ్ ఎల్లాల శ్రీనన్న సేవా సమితి



కరీంనగర్, నేటిధాత్రి:
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెదిర గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబనికి చెందిన సామల రాజు కొన్ని రోజుల క్రితం దుబాయ్ కి వెళ్లి తన కుటుంబన్ని పోషిస్తున్నాడు, నెల రోజుల క్రితం ఇంటికి వచ్చి సుల్తానాబాద్ దగ్గర రోడ్డు ప్రమాదంలో జరిగిన బైక్ ప్రమాదంలో మృతి చెందారు. మృతుడికి ముగ్గురు చిన్న పిల్లలు, భార్య, తల్లి తండ్రి వృద్ధాప్యంలో ఉన్నారు. కడుబీద కుటుంబమైన వీరికి దుబాయ్ ఎల్లాల శ్రీనన్నా సేవాసమితి సీనియర్ సభ్యుడైన కొండపత్రి నరేష్ వెంటనే దుబాయ్ ఎల్లాల శీనన్నా సేవా సమితి అధ్యక్షులు రవి దేవిడ్, ఉపాధ్యక్షులు బొమ్మిడి బాలుకి ఈజరిగిన విషయం చెప్పడంతో వెంటనే స్పందించి జగిత్యాల జిల్లా సామజిక సేవకులు ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డికి తెలియజేశారు. గ్రూప్ సభ్యులతో మాట్లాడి సేవా సమితి ద్వారా ఇరవై వెయ్యిల రూపాయల సహాయాన్ని వారి కుటుంబానికి అందించడం జరిగినది. ఈకార్యక్రమంలో దుబాయ్ ఎల్లాల శ్రీనన్న సేవాసమితి మాజీ అధ్యక్షులు రవి ఉట్నూరి, వ్యవస్థాపకులు మాజీ సర్పంచ్ నేరువట్ల బాబు స్వామి, సేవాసమితి ప్రధాన కార్యదర్శి చిలుముల రమేష్, కన్నం బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.




# కాసం ఇచ్చిన కాసుల ముందు
# అందరూ కండిషన్లో ఉండిపోయారు!

# నర్సంపేటలో కాసం ఫ్యాషన్ మాల్‌కు అనుమతుల్లేవ్

- బతకమ్మ,దసరా,దీపావళి పండుగల ఆసరాతో ఇష్టారాజ్యం..
- ఆలస్యం వద్దు ... గాలి వచ్చినప్పుడు తూర్పాల పట్టాల్సిందే..
- పట్టణంలో కాసం ప్యాసన్ మాల్ ఓపెన్ పట్ల .... పెద్ద పెద్ద బోర్డింగ్స్....
- బిల్డింగ్ కన్స్ట్రక్షన్ పర్మిషన్ ఉంటే సరిపోతుందా..
- ఒక్కపూట పూలు అమ్ముకుంటే... పర్మిషన్ తీసుకోవాలి ... కాసం ప్యాసన్ మాల్ కు అవసరం లేదా..?
- పేదోళ్ళ వద్దకు గద్దల్ల వాలే మున్సిపాలిటీ సిబ్బందికి కాసం ప్యాసన్ మాల్ కు ఓపెన్ పట్ల తెలువదా...?
- ఇంటి నెంబర్ లేదు.. ట్రేడింగ్ లైసెన్స్ లేదు.. మున్సిపాలిటీ పర్మిషన్ లేదు... ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ లేదు..



## సినీ తారలతో ఓపెనింగ్...

నర్సంపేట,నేటిధాత్రి :
నర్సంపేట పట్టణంలో ఒక్కరోజు పువ్వులు, కూరగాయలు అమ్ముకునే రైతుల వద్దకు గద్దల్లా వాలే మున్సిపాలిటీ సిబ్బందికి అనుమతులు లేకుండా లక్షల్లో వ్యాపారం చేసే నూతనంగా ప్రారంభించిన కాసం ఫ్యాషన్ షాపింగ్ మాల్ కనబడటం లేదా అని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కు మాత్రమే పర్మిషన్ తీసుకొని ఏకంగా బట్టల ప్యాషన్ మాల్ ను సినీ తారలతో ఓపెన్ చేశారు. వారం రోజుల ముందే నర్సంపేట మున్సిపాలిటీ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకున్న పట్టణంలో పెద్ద పెద్ద బోర్టింగ్స్ ఏర్పాటు చేశారు.ముందుగా బిల్డింగ్ నిర్మాణం కోసం మాత్రమే పర్మిషన్ తీసుకొని ఆ పనులు పూర్తి కాకముందే ఇంటి నెంబర్ లేదు.. ట్రేడింగ్ లైసెన్స్ లేదు.. మున్సిపాలిటీ పర్మిషన్ లేదు... ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ లేకుండా ఈ తతంగం మొత్తం బహిరంగంగానే జరుగుతున్నప్పటికీ దున్నపోతు మీద వాన పడ్డట్టుగా మున్సిపాలిటీ అధికారులు మాత్రం చూసి చూడ నట్టుగా వ్యవహరించారని పట్టణంలోని ప్రజల ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి. నర్సంపేట పట్టణంలో శుక్రవారం కాసం ఫ్యాషన్ షో రూమ్ ను ప్రముఖ సినీతార అనసూయ ప్రారంభం చేశారు. వారి స్వలాభం కోసం హడావుడిగా ఫ్యాషన్ మాల్ను ప్రారంభించిన యాజమాన్యం అందుకు ఎలాంటి అనుమతులు తీసుకోకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటని ప్రశ్నార్థకంగా మారింది. భవన నిర్మాణం కోసం మాత్రమే గతంలో పర్మిషన్ తీసుకున్నారు. షాపింగ్ మాల్స్ ఓపెన్ చేయడానికి ముందు ఆక్యుపెన్సీ(ఓ.సి) పర్మిషన్, హౌస్ నంబర్ కోసం పర్మిషన్ల కోసం దరఖాస్తుల అనంతరం ధ్రువీకరణ పొందాలి. ఆ తర్వాత ట్రేడ్ లైసెన్స్ ల కోసం దరఖాస్తు చేసుకోవాలి.పూర్తిస్థాయిలో పరిశీలించిన మున్సిపాలిటీ కార్యాలయం నుండి సంబంధిత ధ్రువీకరణ పత్రాలు పొందాల్సి ఉంటుంది. అలాగే అగ్నిమాపక కేంద్రం నుండి ఫైర్ సేఫ్టీ ధ్రువీకరణ కోసం దరఖాస్తు చేసుకోవాలి వారు షాపింగ్ మాల్ ను పరిశీలించి అనుకూలంగా ఉంటేనే ధ్రువీకరణ పత్రాన్ని అందిస్తారు.అప్పుడు మాల్ ప్రారంభోత్సవం చేసుకోవాల్సి ఉంటుంది.కానీ అందుకు విరుద్ధంగా కాసం ఫ్యాషన్ షో రూమ్ ను ఓన్లీ భవన నిర్మాణం కోసం మాత్రమే పర్మిషన్ తీసుకొని కనీసం ఆక్యుపెన్సీ(ఓ.సి) పర్మిషన్, హౌస్ నంబర్ కోసం పర్మిషన్,ట్రెడ్ లైసెన్స్ ల పర్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోకుండా సినీ తారతో గ్రాండ్ గా ఓపెన్ చేయడం పట్ల మున్సిపాలిటీ అధికారుల ఆంతర్యం ఏమిటని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రోజువారి పని చేసుకుంటూ చిన్నపాటి పువ్వులు, కూరగాయలు అమ్ముకునే మా వద్ద గద్దల వాలి డబ్బులు వసూలు చేసే మున్సిపాలిటీ సిబ్బంది కండ్లు మూసుకున్నారా అని చిన్నపాటి రోజువారి వ్యాపారులు పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. నర్సంపేట పట్టణంలో పేదోళ్లకు ఒక న్యాయం ఉన్నోళ్లకు ఒక న్యాయంగా మున్సిపాలిటీ అధికారులు వ్యవహరిస్తున్నారని పట్టణ ప్రజలు ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి కాసం ఫ్యాషన్ షాపింగ్ మాల్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఫ్యాషన్ మాల్ మూసివేయాలని పట్టణ ప్రజల డిమాండ్ చేస్తున్నారు.



## కాసం ఫ్యాషన్ షో రూమ్ కు పర్మిషన్ ఉన్నది..

నర్సంపేట పట్టణంలో శుక్రవారం ప్రారంభమైన కాసం ఫ్యాషన్ షో రూమ్ పట్ల మున్సిపల్ కమిషనర్ జోనా ను వివరణ కోరగా కాసం ఫ్యాషన్ షాపింగ్ కు పర్మిషన్ ఉన్నది. కానీ బిల్డింగ్ పర్మిషన్ మాత్రమే ఉన్నది. హౌస్ నెంబర్,ఆక్యుపెన్సీ(ఓ.సి), ట్రేడ్ లైసెన్స్ ల కోసం ఎలాంటి దరఖాస్తులు చేసుకోలేదు అని కమిషనర్ వివరణ ఇచ్చారు.

# ప్రతి కుటుంబానికి డిజిటల్ హెల్త్ కార్డు

గొల్లపల్లి,నేటిధాత్రి:
ప్రతి కుటుంబానికి హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, యూనిక్ నంబర్లతో డిజిటల్ ఫ్యామిలీ కార్డులను అందించనున్నామని జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ హెల్త్ కార్డుల సర్వేలో భాగంగా జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం లో మొదటి గ్రామంగా ఎంపిక చేయబడ్డ అబ్బాపూర్ గ్రామంలో డిజిటల్ కార్డు సర్వే ను అధికారుల తో కలిసి ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ ఫ్యామిలీ హెల్త్ కార్డులకు కుటుంబ వివరాలు ప్రజల నుంచి సేకరించి పక్కాగా నమోదు చేయాలని తెలిపారు. పేద వర్గాలకు మేలు చేయాలన్న సంకల్పంతో అత్యంత ప్రాధాన్యత ఉన్న ఈ కార్డుల జారీలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా కుటుంబ సభ్యుల వివరాలను



నమోదు చేయాలని అధికారులకు సూచించారు. కుటుంబ నిర్ధారణ వివరాల నమోదు ప్రక్రియను వేగవంతంగా తప్పులు లేకుండా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యుల వివరాలను అందించి అధికారులకు సహకరించాలని, ఆధార్ కార్డు వలె ప్రతి కుటుంబానికి డిజిటల్ హెల్త్ కార్డును ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. ఇకనుంచి డిజిటల్ కార్డుల ద్వారానే రేషన్ కార్డు, పింఛన్, హెల్త్ కార్డు, ప్రభుత్వ పథకాలాన్ని ప్రామాణికం కానున్నాయని ఆయన స్పష్టం చేశారు. డిజిటల్ కార్డులో కుటుంబానికి సంబంధించిన వివరాలు స్పష్టంగా ఉంటాయని తెలిపారు. ధనిక, పేద అనే తేడా లేకుండా ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు లను అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్ రెడ్డి, ఎం పి ఓ సురేష్ రెడ్డి పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాస్, వెంకటేష్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## మల్సాని బ్రదర్స్ కు
# ఆకుతోట ఆత్మీయ పరామర్శ



మొగుళ్ళపల్లి,నేటిధాత్రి
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మల్సాని బాపురావు, మల్సాని రాజేశ్వరరావుల తల్లి మల్సాని ప్రమీల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా తన అనుచరుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి శుక్రవారం మల్సాని బ్రదర్స్ ను ఆత్మీయంగా పరామర్శించి..ఓదాచారు ఈ సందర్భంగా మృతి చెందిన మల్సాని ప్రమీల ఆత్మకు శాంతి చేకూరాలని, స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు దుర్గం సురేష్ గౌడ్, పడిదల నర్సింగారావు, ఆకుతోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమం కోసం బిఎంఎస్ పనిచేస్తుంది




శ్రీరాంపూర్, (మంచిర్యాల) నేటి ధాత్రి:
బొగ్గు గని కార్మికుల హక్కుల సాధన, సంక్షేమం కోసం బిఎంఎస్ యూనియన్ ఎల్లవేళలా పనిచేస్తుందని అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్ ప్రాంతంలోని బి ఎం ఎస్ కార్యాలయంలో ఏరియా ఉపాధ్యక్షులు నాతాడు శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్, భవిష్యనిధి లో జరిగిన రూ. 1000 కోట్ల కుంభకోణాన్ని సిబిఐ ద్వారా విచారణ జరిపించి బాధ్యుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి వచ్చిన వాస్తవ లాభాలు రూ.4701 కోట్లలో 33% రూ.1551.33 కోట్లను కార్మికులకు పంచేలాచర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం యూనియన్ కార్యకలాపాలకు ఆకర్షితులైన కిషోర్, కిషన్, సంపత్, కుమార్, సంతోష్, రమేష్, రవీందర్ వెంకటేష్ లకు కండువా కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేందర్, శ్రీనివాస్, రమేష్, రామకృష్ణ, తిరుపతి, మహేందర్, రాజు పాల్గొన్నారు.

# జైపూర్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు




## కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్..

నేటిధాత్రి డెస్క్:
రాజస్థాన్‌లోని జైపూర్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. జైపూర్ ఎయిర్ పోర్టులో బాంబు ఉందంటూ గుర్తు తెలియని వ్యక్తులు మెయిల్ చేశారు. దాంతో అప్రమత్తమైన 'సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ అధికారులు బాంబు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే ఇప్పటివరకు సాగిన గాలింపు చర్యల్లో ఎలాంటి బాంబు ఆనవాళ్లు కనిపించలేదు.
అయితే ఈ మధ్య కాలంలో ఎయిర్‌పోర్టులో బాంబు పెట్టాం, స్కూళ్లో బాంబు పెట్టాం, ప్రభుత్వ కార్యాలయంలో బాంబు పెట్టాం అని బెదిరించే వాళ్ల సంఖ్య ఎక్కువయ్యింది. తరచూ ఇలాంటి బెదిరింపు మెయిల్‌లు రావడం, భద్రతా సిబ్బంది ఉరుకులు పరుగులు పెట్టడం షరా మామూలుగా మారింది. ఇలాంటివి మళ్లీమళ్లీ రిపీట్ కాకుండా తగిన వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్‌లు వినిపిస్తున్నాయి.





## ఎన్టీఆర్ నాకు పెద్దన్నయ్య లాంటి వాడు




ఎన్టీఆర్ కథానాయకుడిగా వచ్చిన దేవర చిత్రం బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ఇంతటి ఘనవిజయం సాధించిన సందర్భంగా చిత్ర బృందం తాజాగా సక్సెస్ ఈవెంట్‌ను నిర్వహించింది. ఇక ఈ వేడుకకు.. ముఖ్య అతిథులుగా.. ఎన్టీఆర్‌తో పాటు కొరటాల శివ, రాజమౌళి, అనిరుధ్ రవిచందర్, నందమూరి కళ్యాణ్ రామ్, దిల్ రాజు తదితరులు హాజరయ్యారు. ఇక ఈ సక్సెస్ ఈవెంట్‌లో సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. దేవర అనే చిత్రం ఫస్ట్ ట్విట్టర్‌లో ఒక హ్యాష్ ట్యాగ్‌తో మొదలైంది. ఎన్టీఆర్30 సినిమా కోసం సంగీత దర్శకుడిగా అనిరుధ్ కావాలంటూ ట్విట్టర్‌లో అప్పుడు తెగ ట్రెండ్ అయ్యింది. ఇప్పుడు చూస్తే.. ఈ సినిమా ఇంతటి విజయం సాధించడానికి కీలక పాత్ర పోషించాను. తారక్ నాకు పెద్దన్నయ్య లాంటి వాడు. ఈ వేడుకలో జాన్వీని మిస్ అవుతున్నాను. ఈ మూవీ రెండో పార్ట్ కోసం చాలా ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. నేను ఈ సినిమాను ఫస్ట్ డే ఫస్ట్ షో చెన్నైలో చూశాను. థియేటర్ అంతా పండుగలా ఉండింది. మూవీలో చూట్టమల్లే సాంగ్ వస్తున్నప్పుడు ఆహా అంటూ సౌండ్ చేస్తున్నారు. ఇది చాలా వైరల్ అవుతుంది. చివరిగా.. "దేవర అడిగినాడంటే సెప్పినాడని".. "అదే సెప్పినాడు అంటే ఆల్ హెయిల్ ది టైగర్" అంటూ అనిరుధ్ చెప్పుకోచ్చాడు.





## 'విశ్వంభర' నుంచి లేటెస్ట్ అప్‌డేట్

పద్మవిభూషణ్, మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర'. పాన్ ఇండియా స్థాయిలో సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష కథానాయికగా నటిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించి ఒక క్రేజీ అప్‌డేట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ప్రస్తుతం ఈ సినిమాలో రెండు సాంగ్స్? షూటింగ్ మినహా అంతా పూర్తి అయినట్లు తెలుస్తోంది. ఇవి కూడా త్వరలోనే పూర్తి చేసి ఈ జనవరిలోనే సినిమాను దింపే సన్నాహాలు మేకర్స్ చేస్తున్నట్లుగా సమాచారం అందింది. ఇక మిగిలిన రెండు సాంగ్స్ ఏంటి అనేది చూసుకుంటే ఒకటి ఇంట్రో సాంగ్ కాగా.. మరోకటి ఐటమ్ సాంగ్ అని తెలుస్తుంది. మరోవైపు ఇప్పటికే డబ్బింగ్ పనులు మొదలు పెట్టిన ఈ సినిమా శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ పనులకు రెడీ అవుతుంది. ఇప్పటికే సినిమా కోసం ఏకంగా 13 భారీ సెట్‌లతో ఓ ప్రత్యేక ప్రపంచాన్ని సృష్టించిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో చిరంజీవి హనుమాన్ భక్తుడిగా కనిపించబోతున్నాడు. త్రిష ,ఆషికా రంగనాథ్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రల్లో కనిపింబోతున్నారు. ఈ సినిమాలో ఐదుగురు హీరోయిన్లు ఉన్నట్టుగా టాక్. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి ఆర్ఆర్ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాలో ఆరు పాటలుంటాయని ఎంఎం కీరవాణి ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు.





## యూట్యూబర్ హర్ష సాయిపై మరో ఫిర్యాదు.!

తెలుగు యూట్యూబర్ హర్షసాయి కేసులో ట్విస్ట్‌ల మీదా ట్విస్ట్‌లు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే తనను లైంగికంగా దాడి చేయడంతో పాటు మానసికంగా వేధిస్తున్నట్లు కేసు పెట్టిన యువతి తాజాగా మరో విషయంపై పోలీసులను ఆశ్రయించింది. తనపై ట్రోలింగ్ చేయిస్తున్నాడని సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు హర్ష సాయి బాధితురాలు ఫిర్యాదు చేసింది. ట్రోలింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ట్రోలింగ్ స్క్రీన్ షాట్లను పోలీసులకు అప్పగించింది యువతి. అత్యాచార బాధితురాలైన తనపై హర్షసాయి ఉద్దేశపూర్వకంగా ట్రోలింగ్? చేయిస్తున్నాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. మరోవైపు హర్షసాయి పోలీసులకు దొరకకుండా తప్పించికుని తిరుగుతున్న విషయం తెలిసిందే. అతడి గురించి చిన్న సమాచారం దొరికిన ముమ్మరంగా గాలిస్తున్నారు పోలీసులు. తెలుగు బిగ్‌బాస్ ఓటీటీలో పాల్గొన్న యువతి హర్షసాయి తనపై పలుసార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడని.. పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడని.. అలాగే తనను నమ్మించి రూ.2కోట్ల తీసుకొని మోసం చేసినట్లు పోలీసులను ఆశ్రయించిన విషయం తెలిసిందే. దాంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు సెక్షన్ 376, 354, 328 కింద కేసు నమోదు చేశారు. అలాగే, బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించారు. డబ్బుల కోసమే హర్షసాయిపై అక్రమంగా కేసు పెట్టారని అతని తరపు న్యాయవాది పేర్కొన్నారు.

## రామ్ చరణ్ బుచ్చిబాబు ప్రాజెక్ట్ సెట్స్ మీదకి వెళ్లేది అప్పుడే.?

మెగా పవర్ స్టార్ రాంచరణ్ ప్రస్తుతం గేమ్ చేంజర్ అంటూ ప్రేక్షకుల ముందుకు వస్తున్న విషయం తెలిసిందే. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రానుండగా.. శ్రీ వెంకటేశ్వర బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. చెర్రీ సరసన కియారా అద్వానీ నటిస్తుండగా.. థమన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా విడుదల కానుంది. అయితే ఈ సినిమా అనంతరం రామ్ చరణ్ ఉప్పెన ఫేం బుచ్చిబాబు సనతో ఒక సినిమా చేయబోతున్నాడు. ఆర్‌సీ16 వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం ఎప్పుడెప్పుడు షూటింగ్ స్టార్ట్ చేస్తారా అని అభిమానులు ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ చిత్రీకరణ గురించి ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. నవంబర్ 1 నుంచి రామ్ చరణ్, బుచ్చిబాబు సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది. నవంబర్ 1 నుంచి 8 వరకు రామ్?చరణ్?తో పాటు కీలక నటీ నటులపై చిత్రీకరణ చేయబోతున్నారని సమాచారం. కాగా దీనిపై చిత్రబృందం క్లారిటీ ఇవ్వవలసి ఉంది. మరోవైపు ఈ సినిమా కోసం రామ్ చరణ్ 100 కేజీలకు పైగా బరువు పెరగనున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఉత్తరాంధ్రా బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాను వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై సతీష్ కిలారు నిర్మిస్తుండగా.. మైత్రి మూవీ మేకర్స్ సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నారు. ఆస్కార్-విజేత %ూ.=%. రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందించనున్నారు.



# ఫన్నీ రోల్‌లో ప్రభాస్

## రాజాసాబ్ గురించి మాళవిక మోహనన్ కామెంట్స్ వైరల్

గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం రాజాసాబ్. మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్, ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. చాలా రోజుల తర్వాత ఓ టాక్ షోలో ఈ ప్రాజెక్ట్ గురించి మాళవిక మోహనన్ ఆసక్తికర విషయాలు షేర్ చేసింది. రాజాసాబ్ షూటింగ్ పూర్తయే దశలో ఉంది. ఈ మూవీ రొమాంటిక్ కామెడీ జోనర్‌లో రాబోతున్న హార్రర్ సినిమా. ప్రభాస్ సార్‌తో ఈ సినిమా చేయడం ఎక్జయిటింగ్‌గా ఉంది. ఆయన చాలా ఫన్నీ అండ్ జోవియల్‌గా సాగే పాత్రలో కనిపించబోతున్నారు. ఈ సారి ప్రేక్షకులు ప్రభాస్‌ను కొత్తగా చూడబోతున్నారని చెప్పింది మాళవిక మోహనన్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. నవంబర్ కల్లా రాజాసాబ్ షూటింగ్‌కు ప్యాకప్ చెప్పనున్నట్టు టాలీవుడ్ సర్కిల్ సమాచారం. అక్టోబర్ 23న ప్రభాస్ బర్త్ డే సందర్భంగా సర్‌ప్రైజ్ అనౌన్స్‌మెంట్ ప్లాన్ చేస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్. మారుతి టీం విడుదల చేసిన రాజాసాబ్ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇక గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతున్న విజువల్స్ అభిమానులను విజువల్ ట్రీట్ అందించబోతున్నట్టు చెప్పకనే చెబుతున్నాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీలో రిద్ధి కుమార్ కీలక పాత్రలో నటిస్తోంది. ఈ చిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2025 ఏప్రిల్ 10న విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు.



## పాపులర్ లీడర్ బయోపిక్‌లో విజయ్ సేతుపతి

కోలీవుడ్ నుంచి సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చి తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ.. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకంగా అభిమానులను సంపాదించుకున్న అతికొద్ది మంది నటుల్లో టాప్‌లో ఉంటాడు విజయ్ సేతుపతి . ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టిన ఈ స్టార్ యాక్టర్ ఓ బయోపిక్ చేయబోతున్నాడన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇంతకీ ఎవరి బయోపిక్ అనేదే కదా మీ డౌటు. కర్ణాటక సీఎం, ప్రముఖ కాంగ్రెస్ నేత సిద్ధరామయ్య ఇందులో లీడ్ రోల్‌లో విజయ్ సేతుపతి పేరు దాదాపు ఫైనల్ అయినట్టు తెలుస్తోంది. టైటిల్‌తో ఈ చిత్రం రానుంది. బయోపిక్ గ్రాండ్‌గా ప్లాన్ చేస్తున్నామని సత్య రత్నం తెలిపారు. అంతేకాదు బయోపిక్‌ను రెండు పార్టులుగా తీసుకురాబోతున్నట్టు వెల్లడించాడు. ఈ ప్రాజెక్టులో ప్రముఖ కన్నడ నటుడు నిరూప్ భండారి కీలక పాత్రలో నటించనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ప్రజల చేత ఎదిగిన కింగ్ ట్యాగ్‌లైన్‌తో రాబోతున్న ఈ చిత్రాన్ని నిర్మించబోయేదెవరనేది తెలియాల్సి ఉంది. సిద్ధరామయ్య జనతా దళ్, జనతా దళ్ (సెక్యులర్) నుంచి రెండు సార్లు డిప్యూటీ సీఎంగా పనిచేశారు. అనంతరం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున రెండోసారి సీఎంగా కొనసాగుతున్నారు. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలపై క్లారిటీ రానుంది. గతంలోనే ప్రకటించిన ఈ సినిమా ఆలస్యమవుతూ..ఫైనల్‌గా సెట్స్‌పైకి వెళ్లనుండటంతో సినీ, రాజకీయ వర్గాల్లో సినిమాపై ఉత్కంఠ నెలకొంది.



## వరుణ్ తేజ్ మట్కా టీజర్ లాంచ్ డేట్ ఫిక్స్..

టాలీవుడ్ హీరో వరుణ్ తేజ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం మట్కా. పలాస 1978 ఫేం కరుణకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్లుగా నటిస్తున్నారు. వరుణ్ తేజ్ సూట్‌లో సూపర్ స్టైలిష్‌గా సిగరెట్ తాగుతూ.. మెట్లు దిగుతూ వస్తోన్న పోస్టర్ షేర్ చేస్తూ.. ఈ చిత్రాన్ని నవంబర్ 14న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ఇప్పటికే ప్రకటించారు. ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం మట్కా టీజర్ లాంచ్ డేట్, స్థలంపై క్లారిటీ ఇచ్చారు. ఈ మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను అక్టోబర్ 5న నిర్వహించనున్నారు. విజయవాడ రాజ్ యువరాజ్ సెంటర్‌లోని జీ3 థియేటర్‌లో టీజర్‌ను లాంచ్ చేస్తున్నట్టు తెలియజేశారు. వరుణ్ తేజ్ సోఫాపై కూర్చొని స్టైలిష్‌గా సిగరెట్ తాగుతున్న లుక్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే విడుదల చేసిన మట్కా టైటిల్ టీజర్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తూ.. అంచనాలు పెంచేస్తుంది. మట్కాలో వరుణ్ తేజ్ కథానుగుణంగా నాలుగు డిఫరెంట్ గెటప్స్‌లో కనిపించబోతున్నాడని ఫిలిం నగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. ఈ చిత్రాన్ని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. మట్కా కోసం మేకర్స్ ఇప్పటికే 1980 బ్యాక్‌డ్రాప్ వైజాగ్ లొకేషన్స్ రీక్రియేట్ చేయగా.. దీనికి సంబంధించిన స్పెషల్ గ్లింప్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

# బరువు తగ్గేందుకు ఉపకరించే పానీయాలివే..!

ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్‌కు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతున్నది. అయితే భోజన సమయాల మధ్య విరామంలో నిర్ధిష్ట పానీయాలను తీసుకోవడం ద్వారా జీవక్రియల వేగం పెరిగి, ఆకలి తగ్గించడంతో పాటు హైడ్రేషన్ లెవెల్స్ సరిగ్గా మెయింటెన్ చేసేందుకు ఉపకరిస్తుంది. ఈ డ్రింక్స్‌తో బరువు తగ్గే ప్రక్రియ కూడా సులభతరమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్‌ను అనుసరిస్తూనే ఈ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా బరువు తగ్గడంతో పాటు పలు ఆరోగ్య ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చు. జీవక్రియలు వేగం పుంజుకునేందుకు తగినంత నీరు తీసుకోవడం తప్పనిసరి. నీరు అధికంగా తీసుకోవడం ద్వారా ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉండటంతో అతిగా తినేందుకు మొగ్గుచూపరు. ఇక కెటచిన్స్, కేఫిన్ వంటి మెటబాలిజం ప్రేరేపించి, కొవ్వును కరిగించే పదార్ధాలు పుష్కలంగా ఉండే గ్రీన్ టీ శరీరానికి మేలు చేస్తుంది.

మీల్స్ మధ్య గ్రీన్ టీ తీసుకోవడం ద్వారా బరువు తగ్గవచ్చు. ఇక బ్లాక్ కాఫీ షుగర్, క్రీమ్ లేకుండా తీసుకుంటే తక్కువ క్యాలరీలు, కేఫిన్ అధికంగా ఉండటం వల్ల మెటబాలిజం మెరుగై బరువు తగ్గేందుకు ఉపకరిస్తుంది. తక్షణ శక్తినిచ్చే కొబ్బరి నీళ్లు కూడా బరువు తగ్గేందుకు, మెటబాలిజం వేగం పుంజుకునేందుకు ఉపకరిస్తాయి. ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్ అనుసరించే సమయంలో తీసుకోవాల్సిన పానీయాల విషయానికి వస్తే..

**వాటర్‌జి**
**గ్రీన్ టీ**
**బ్లాక్ కాఫీ**
**వాటర్ సైడర్ వినిగర్ వాటర్**
**హెర్బల్ టీ**
**ఎలక్ట్రోలైట్ వాటర్**
**కొబ్బరి నీరు**
**లెమన్ వాటర్**





## పిల్లల్లో మైగ్రేన్ నివారణ ఇలా

మైగ్రేన్ (పార్శ్వపునొప్పి) చిన్నపిల్లలకు ఓ సవాలు లాంటిది. పార్శ్వపునొప్పి కారణంగా బడి వేళల్లో పిల్లలు చాలా ఇబ్బందిపడతారు. తరగతిలో ఏకాగ్రత కుదరదు. మూడ్ పాడైపోతుంది. దీన్ని తట్టుకోవడం పిల్లలకు తలకుమించిన పనైపోతుంది. కొన్ని చిట్కాలను అనుసరిస్తే పిల్లలు మైగ్రేన్ బాధ, అసౌకర్యం నుంచి తప్పించుకోవచ్చు.

కారణాలు గుర్తించాలి

మైగ్రేన్ కొన్ని ప్రత్యేకమైన కారణాల వల్ల వస్తుంది. తీవ్రమైన కాంతి, పెద్ద శబ్దాలు, శరీరంలో డీహైడ్రేషన్ వంటివాటితోపాటు చాక్లెట్లు, ప్రాసెస్ చేసిన పదార్ధాలతో తయారుచేసిన స్నాక్స్ లాంటివీ కారణం కావొచ్చు. వీటిని గుర్తించి తగినచర్యలు తీసుకోవాలి. తీవ్రమైన కాంతినిచ్చే బల్బులకు దూరంగా కూర్చోవడం, తక్కువ శబ్దం వచ్చేలా పరిసరాలను మార్చుకోవడంతో బడి వేళల్లో మైగ్రేన్ ముప్పును తగ్గించుకోవచ్చు.

### తగినంత హైడ్రేషన్

పిల్లలు తరగతులు, ఆటల్లో పడిపోయి సరిగ్గా నీళ్లు తాగడం మర్చిపోతారు. కాబట్టి బడికి వెళ్లేటప్పుడు నీళ్లసీసా వెంట తీసుకెళ్లమని గుర్తుచేయాలి. రోజులో తరచుగా నీళ్లు తాగుతూ ఉండమని సూచించాలి. బడిలో కూడా నీళ్లు తాగడానికి విరామం ఇవ్వాలి. శరీరంలో తగినంత హైడ్రేషన్ ఉంటే తలనొప్పికి ఆస్కారం ఉండదు.

### విరామం తీసుకోవాలి

తలనొప్పిగా అనిపించినప్పుడు పిల్లలు కాసేపు విరామం తీసుకోవాలి. నిశ్శబ్దంగా ఉండే ప్రదేశంలో కూర్చోవాలి. నొప్పి పోయేవరకు కండ్లకు విశ్రాంతినివ్వాలి.

### ఉపశమన పద్ధతులు

మైగ్రేన్స్‌కు ఒత్తిడి కూడా ఓ కారణమే. బళ్లలో కూడా పిల్లలకు ఒత్తిడి వాతావరణం ఉంటుంది. కాబట్టి, గట్టిగా గాలి పీల్చుకోవడం, విజువలైజ్ చేసుకోవడం లాంటి వ్యాయామాలను పిల్లలు చేస్తూ ఉండాలి. దీంతో ఒత్తిడి కాస్త తగ్గిపోతుంది. తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

### ఆరోగ్యకరమైన స్నాక్స్

తిండి సరిగ్గా తినకపోవడం, చక్కెరలు ఉన్న ఆహారం, ప్రాసెస్డ్ చిరుతిండ్లు కూడా మైగ్రేన్‌కు దారితీస్తాయి. అందుకని పిల్లలకు ఆరోగ్యకరమైన పోషకాలతో కూడిన ఆహారాన్నే పెట్టాలి. మెగ్నీషియం పుష్కలంగా ఉండే గింజలు, ఆకుకూరలు లాంటివి మైగ్రేన్‌ను నివారిస్తాయి. మంచి ఆహారాన్ని నియమిత వేళల్లో తీసుకుంటే తలనొప్పి ముప్పు తగ్గిపోతుంది.



## శనగలకు శాస్త్రీయత ఏమిటి?

హలో మేడం. మొలకెత్తిన శనగలను శ్రావణ మాసంలో వాయనంగా ఇస్తారు. వర్షాకాలం, వేడుకలు నోములు ఎక్కువగా ఉండే ఈ సమయంలో వీటిని పంచడం, తినడం వెనుక ఏమైనా శాస్త్రీయత ఉందంటారా! ఈ సమయంలో ఇలా శనగలు తినడం ఆరోగ్యాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తుంది.

**ఓ పాఠకురాలు**

వానకాలంలో వ్యాధులు త్వరగా వ్యాపిస్తాయి. అపరిశుభ్ర వాతావరణం వల్ల ఆహారం త్వరగా కలుషితం అవుతుంది. ముఖ్యంగా మాంసాహారంతో ఈ సమస్య ఎక్కువ. బహుశా అందుకే ఈ పూజల కాలంలో దీన్ని దూరం పెట్టమని పెద్దలు చెప్పి ఉంటారు. చాతుర్మాస్య దీక్షల్లో భాగంగా ఒక నెల ఆకుకూరలు, ఒక నెల పాల పదార్థాలు%ొ% ఇలా కొన్నిటిని నిషేధించడంలోనూ ఇదే మూలంగా చెప్పొచ్చు. ఎందుకంటే వానకాలం ఆకుకూరలు కూడా బాగా కలుషితం అవుతాయి. నేలకు తక్కువ ఎత్తులో ఉండే వీటి ఆకులు ఎక్కడెక్కడి నుంచో కొట్టుకొచ్చే వాన నీళ్లలో మునుగుతుంటాయి. ఇది ప్రమాదం కలిగించే విషయం. ఇక, సాధారణంగా వానకాలంలో జీర్ణశక్తి మందగిస్తుంది. మాంసం తినం కాబట్టి, ఆ స్థానంలో శరీరానికి శాకాహార ప్రొటీన్ అందించాలి. దానికి శనగలు చక్కని పరిష్కారం.

ఇందులో మాంసకృత్తులతో పాటు, పీచు ఎక్కువగా ఉంటుంది. ఐరన్, కాల్షియం, జింక్, మెగ్నీషియంలాంటి సూక్ష్మపోషకాలూ అందుతాయి. నానబెట్టడం వల్ల ఇందులోని ఫైటిక్ యాసిడ్ స్థాయులు తగ్గిపోతాయి. మాంసకృత్తుల్ని శరీరం శోషించుకోవడాన్ని ఈ యాసిడ్ తగ్గిస్తుంది. నానబెట్టి, ఉడికించి తింటే గ్యాస్ కూడా రాదు. ముఖ్యంగా శనగలు మొలకెత్తడం వల్ల అందులోని పోషక విలువలు అధికమవుతాయి. ఇక, శ్రావణ మాసంలో పూజలు, వేడుకలు అధికంగా ఉంటాయి. ఉపవాసాలు, వేళకు తినలేకపోవడాలు కూడా ఎక్కువే కాబట్టి.. శాకాహారులకు మరింత బలాన్ని చేకూర్చేందుకు శనగలను ఆహారంలో భాగం చేశారని చెప్పొచ్చు. ఇక ఈ శనగల్ని ఎలా తిన్నా మేలే. కాస్త ఉడికించి కీర, క్యారెట్ ముక్కలు జతచేసి సలాడ్‌లాగా తినొచ్చు. లేదంటే పసుపు, జీలకర్ర, ఆవాలు, ఇంగువ, అల్లం ముద్దతో తాలింపు వేసి%ొ% గుగ్గిళ్లు చేసుకోవచ్చు. ఈ సమయంలో అల్లం, జీలకర్ర, ఇంగువలాంటివి జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అలాగే హంగ్‌కర్డ్‌లో%ొ% ఉడకబెట్టిన శనగలు, క్యారెట్ తురుము, బీట్‌రూట్ తురుము, జీలకర్ర పొడి, ఇంగువ, ఉప్పు, మిరియాల పొడి కలుపుకొని తిన్నా రుచిగా ఉంటుంది. ఇలా రోజుకు ఒక చిన్నకప్పు తినొచ్చు. శనగలు పొట్ట నిండిన భావనను కలిగించి, బరువు తగ్గేందుకూ సాయపడతాయి.

# ఆరోగ్యాన్ని తెంచుకు తిందాం..
# సీతాఫలంతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో!



శావణం వెళ్లింది. భాద్రపదం వచ్చింది. వినాయకుడి పాలవెల్లికి పచ్చిగా వేలాడే సీతాఫలాలు%ొ% మళ్లీ వారానికల్లా తియ్యగా మారి నోరూరిస్తాయి. మధుర ఫలం అన్నపేరు మామిడి తర్వాత సీతాఫలానికే ఇవ్వాలన్నది ఈ పండు అభిమానుల డిమాండ్. ఇంకోమాట చెప్పాలంటే రెంటికి రెండూ మధుర ఫలాలే%ొ% అంటారు కూడా. లోపల నలుపు తెలుపులో కనిపించే ఈ పండు ప్రయోజనాలు మాత్రం హోలీ రంగులంత వైవిధ్యం.

ఆరోగ్యం చెట్లకు కాస్తుందా%ొ% మనం సంపాదించుకోవాలిగానీ అన్నమాట మనకు నిజమే అనిపిస్తుంది. కానీ, సీతాఫలం విషయంలో మాత్రం దీన్ని కాస్త సడలించవచ్చు. నిజంగా చెట్టుకు తెంచుకు తిని ఆరోగ్యాన్ని సంపాదించుకునేలా బోలెడు పోషకాలు



ఉన్నాయిందులో. యవ్వనంగా కనిపించేందుకు, రోగనిరోధక శక్తి పెంచుకునేందుకు, క్యాన్సర్లను నివారించేందుకు, ఒత్తిడిని చిత్తు చేసేందుకు ఇది ఎంతగానో తోడ్పడుతుంది.

ఈ పండులో పుష్కలంగా ఉండే విటమిన్-సి, యాంటి ఆక్సిడెంట్లు చర్మాన్ని నునుపుగా యవ్వనంగా ఉంచేందుకు, చర్మ కండరాలను బిగుతుగా ఉండేలా చూసేందుకు సాయపడతాయి.

ఇందులో ఉండే విటమిన్ బి6 మూడ్ బూస్టర్‌గా ఉపయోగపడుతుంది. దిగులు, కుంగుబాటు, ఒత్తిడిలాంటి వాటిని దూరం చేస్తుంది.

ఈ ఫలంలోని పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయి. ఒక కప్పు గుజ్జులో.. రోజువారీ తీసుకోవలసిన దాంట్లో 10 శాతం పొటాషియం, 6 శాతం మెగ్నీషియం ఉంటాయి. ఇవి గుండె కవాటాలను వెడల్పు చేసేందుకు తోడ్పడతాయి. దీనివల్ల అధిక రక్తపోటును నియంత్రించవచ్చు. తద్వారా గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

ఇందులో పీచు పదార్థాలు ఎక్కువ. చక్కని జీర్ణ వ్యవస్థకు ఇవి తోడ్పడుతాయి. సీతాఫలంలోని కరిగే పీచులు మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు, తద్వారా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడుతాయి.

ఈ పండులో ఉండే క్యాటచీన్, ఎపిక్యాటచీన్, ఎపిగాలో క్యాటచీన్ లాంటి ఫ్లేవనాయిడ్లు క్యాన్సర్ నివారణకు ఉపకరిస్తాయి. మూత్రాశయం, రొమ్ము, పొట్ట, పెద్దపేగు క్యాన్సర్లను నివారించడంలో బాగా సహకరిస్తాయి. ఇందులో ఉండే కారెనాయిక్ యాసిడ్ దీర్ఘకాలికంగా ఉండే వాపుల్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. క్యాన్సర్, గుండెజబ్బుల నియంత్రణలో ఉపయోగపడుతుంది.

నిండైన రంగుల్లో





సాధారణంగా మనం సీతాఫలాన్ని ఆకుపచ్చ రంగు చెక్కు, తెలుపు గుజ్జు, నలుపు గింజలతోనే చూస్తాం. కానీ ఎరుపు రంగులో ఉండే రెడ్ కస్టర్డ్ యాపిల్, ఊదా రంగులో ఉండే పర్పుల్ కస్టర్డ్ యాపిల్, నారింజ గులాబీల కలబోతగా కనిపించే పింక్ బ్లష్ రకాలు ఇందులో చూసేందుకు విభిన్నంగా కనిపిస్తాయి.

ఉష్ణమండల, సమ సీతోష్ణమండల ప్రాంతాల్లో పండే వీటి శాస్త్రీయ నామం అనోనా స్వామోసా. ఈ పండ్లను నేరుగా తినడంతో పాటు జ్యూస్‌లు, స్మూతీలు, ఐస్‌క్రీంలు, మిల్క్ షేక్‌లు, స్వీట్ల తయారీలో వాడతారు. వీటి గింజల నూనెను తలకు ఉపయోగిస్తారు. చర్మ సౌందర్య ఉత్పత్తులు, గాయాలకు రాసే పూతల తయారీలోనూ వాడతారు.

రావణుడు ఎత్తుకుపోయేటప్పుడు సీతమ్మ ధారాపాతంగా ఏడవడం వల్ల నేల మీద పడ్డ కన్నీటి బొట్ల నుంచి ఈ చెట్టు పుట్టడం వల్ల సీతాఫలం అని పిలుస్తారని ఓ జానపద కథ. వనవాస సమయంలో సీతమ్మ ఈ పండ్లను ఇష్టంగా తినడం వల్ల ఆమె పేరు వచ్చిందని మరో గాథ. చలవ చేసే స్వభావం ఉన్నది, చల్లగా ఉండే కాలంలో వచ్చేదీ కనుక శీ(సీ)తాఫలం అంటారనీ చెబుతారు.

## రాగులు తింటే ఎన్నో లాభాలు?



రాగులు చిరు ధాన్యాలలో ఒకటి. వీటిని ఫింగర్ మిల్లెట్ అని పిలుస్తారు. రాగులలో కాల్షియం, ఐరన్ తో పాటూ బోలెడు పోషకాలు ఉంటాయి. కొన్ని ప్రాంతాలలో రాగులను రాగి సంగటి, రాగి అంబలి తయారు చేసుకుని తీసుకుంటారు. మరికొందరు రాగి రొట్టెలు, రాగి లడ్డులూ, రాగి పిండితో వివిధ రకాల ఆహార పదార్థాలు తయారు చేసుకుని తింటారు. అయిచే రాగులను ఆహారంలో తీసుకుంటే కలిగే ప్రయోజనాలేంటి? తెలుసుకుంటే..

రాగులలో ఐరన్, కాల్షియం, ప్రోటీన్, భాస్వరం, అధిక ఫైబర్ ఉంటాయి. ఇది శరీరానికి ఆరోగ్యాన్ని చేకూర్చడంతో పాటూ మలబద్ధకాన్ని నివారిస్తుంది.

రాగులు సహజమైన గ్లూటెన్ ఫ్రీ ఆహారం. గ్లూటెన్ సైడ్ ఎఫెక్ట్స్ లేదా అలెర్జీ ఉన్నవారు, ఉదరకుహుర వ్యాధి ఉన్నవారు రాగులను తీసుకోవచ్చు. ఇది పోషకాల శోషణను పెంచుతుంది. పాలు తీసుకోలేని వారు రాగులు తీసుకోవండ వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. కాల్షియం, పాస్పరస్, మెగ్నీషియం ను ఇది అందిస్తుంది.

రాగులలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఈ కారణంగా ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది చక్కెరను నెమ్మదిగా రక్తప్రవాహంలోకి విడుదల చేస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న ఫీల్ ఇస్తుంది. అతిగా తినడాన్ని నియంత్రిస్తుంది.


మధుమేహం ఉన్నవారికి రాగులు చాలా అద్భుతమైన ధాన్యం. ఇందులో ఉండే ఫైబర్ కంటెంట్ కార్బోహైడ్రేట్స్ ను నెమ్మదిగా గ్రహించేలా చేస్తుంది. ఇది రక్తంలో షుగర్ లెవల్స్ బ్యాలెన్స్‌గా ఉండటంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే అమైనో యాసిడ్స్ ఇన్సులిన్ నిరోధకతను మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ నియంత్రణకు సహాయపడుతుంది.

రాగులలో పాలీఫెనాల్స్, టానిన్లు, ఫైటేట్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, మెదడు దెబ్బతినడానికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్ ను తొలగించడంలో సహాయపడతాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గించడం ద్వారా క్యాన్సర్, గుండె జబ్బులు, న్యూరోడెజెనరేటివ్ డిజార్డర్స్ వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

# రోజూ ఉదయాన్నే ఓట్ మీల్ తింటే ఏం జరుగుతుంది?

### ఆహార నిపుణులు చెప్పిన నిజాలివీ..!



ఆహారం శరీరానికి శక్తి వనరు. ప్రతి ప్రాణికి ఆహారం తప్పనిసరిగా ఉండాల్సిందే. అయితే ఆరోగ్యకరమైన ఆహారంలో చాలా ఎంపికలు ఉన్నాయి. వాటిలో ఓట్ మీల్ కూడా ఒకటి. ఈ మధ్య కాలంలో డైటింగ్ చేసేవారు ఎక్కువగా ఓట్ మీల్ ను తీసుకుంటున్నారు. అయితే ఓట్ మీల్ ను ప్రతి రోజూ ఉదాయాన్నే తీసుకుంటే చాలా ప్రయోజనాలు ఉంటాయని ఆహార నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుంటే..

**పోషకాలు..**

ఓట్ మీల్ లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఫైబర్, ప్రోటీన్, ఐరన్, జింక్, మెగ్నీషియం వంటి అనేక విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరానికి పోషణను ఇస్తాయి.

**జీర్ణశక్తి..**

ఓట్ మీల్ లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను సాఫీగా ఉంచుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ ఓట్ మీల్ తీసుకునే వారి జీర్ణశక్తి బలంగా ఉంటుంది.



**బరువు..**

బరువు తగ్గాలని అనుకునేవారు ఓట్ మీల్ తీసుకుంటే చాలా మంచిది. ఇందులో ఉండే ఫైబర్ ఎక్కువ సేపు కడుపును నిండుగా ఉంచుతుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. ఓట్ మీల్ లో భాగంగా తీసుకునే పండ్ల వల్ల శరీరానికి అదనపు ఫైబర్, విటమిన్లు కూడా అందుతాయి. ఇవన్నీ బరువు తగ్గడంలో సహాయంగా ఉంటాయి.

**గుండె ఆరోగ్యం..**


ఓట్ మీల్ లో కరికే ఫైబర్ ఉంటుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**ఎనర్జీ..**

ఓట్ మీల్ లో కార్బోహైడ్రేట్లు కూడా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడంలో సహాయపడతాయి. ఉదయాన్నే ఓట్ మీల్ తీసుకుంటే రోజంతా ఎనర్జిటిక్ గా ఉండవచ్చు.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

## రోజూ ఒక అరటిపండును నెల రోజులు వరుసగా తినండి..



అరటి పండ్లు పోషకాహారంలో భాగంగా తీసుకుంటారు. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తినగలిగే పండు అరటి పండే. అరటిపండ్లలో విటమిన్-బి3, బి6, బి12 వంటి పోషకాలు ఉంటాయి. ఇవి మాత్రమే కాకుండా మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. రోజూ ఒక అరటిపండును నెల రోజులు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఊహించని ఫలితాలు ఉంటాయని, కొన్ని వ్యాధులు నయం అవుతాయని అంటున్నారు ఆహార నిపుణులు. అవేంటో తెలుసుకుంటే..

అరటి పండును నెలరోజులు తింటే..

అరటిపండును ఒక నెలపాటు నిరంతరం తినడం వల్ల పొట్టకు చాలా ప్రయోజనం చేకూరుతుంది. ఇది జీర్ణ శక్తిని మెరుగుపరుస్తుంది. మలబద్ధకానికి సంబంధించిన సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

అరటిపండు బీపీని అదుపులో ఉంచుతుంది. రోజూ ఒక అరటిపండు తింటే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇది మూత్రపిండాల పనితీరును కూడా మెరుగుపరుస్తుంది.

అరటిపండు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇందులో మెగ్నీషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి సహాయపడతాయి.

పోషకాలు..

ఒక మీడియం సైజ్ అరటిపండును రోజూ తింటే దాన్నుండి లభించే పోషకాలు కింది విధంగా ఉంటాయి.

కేలరీలు.. 105
కార్బోహైడ్రేట్స్.. 27గ్రాములు
ఫైబర్.. 3 గ్రాములు
చక్కెరలు.. 14 గ్రాములు
ప్రోటీన్.. 1గ్రాము
సోడియం.. 1.18 మి.గ్రా
పొటాషియం.. 4.22మి.గ్రా

అరటిపండులో కొవ్వులు ఏమీ ఉండవు.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

